తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
బుధవారం 19 ఫిబ్రవరి 2025
పేజీలు : 20

## భక్తిశ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం

**శ్రీ ధవళగిరి**

**వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథాన్ని లాగుతున్న యువకులు, భక్తులు**



కేశంపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)

కేశంపేట మండల కేంద్రంలోని శ్రీ ధవళగిరి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉత్సవాల నిర్వాహకులు స్వామి వారికి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయం నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి, అలవేలు మంగాదేవి, పద్మావతి దేవిల ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి దేవాలయం నుంచి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు రథాన్ని లాగుతూ తీసుకువెళ్లారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి తిరిగి అక్కడి నుంచి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు రథాన్ని లాక్కొచ్చారు. అనంతరం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దేవాలయం వద్ద సాయంత్రం గ్రామ రైతులు, వ్యాపారులు ఎడ్ల బండ్లు, వాహనాలను ప్రత్యేకంగా అలంకరించి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు ఎన్నం శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య చారి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క చంద్రశేఖర్, సభ్యులు మురళీమోహన్, యుగంధర్, గ్రామస్తులు మఠం చంద్రశేఖర్, పాండు గౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, నక్క గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, దశరథం, రామకృష్ణ చారి, మంచె కృష్ణయ్య, బాల్ రాజ్, శివాజీ, కోసికే మహేష్, పాండులతో గ్రామస్తులు పాల్గొన్నారు



## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



శామీర్ పేట్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరఫున గౌడ సంఘం ఆధ్వర్యంలో, అలాగే శామీర్ పేట గ్రామంలోని జై మాతాజీ కిరాణా జనరల్ స్టోర్ వారు 25 కిలోల బియ్యం, తూముకుంటకు చెందిన నరసింహ వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# ఫ్యామిలీ ప్లానింగ్ వికటించి మహిళా మృతి



**చేవెళ్ల మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో ఘటన**

**మహిళ ప్రాణం ఖరీదు 20 లక్షలు బాధితులతో మాట్లాడిన యాజమాన్యం**

**మృతురాలికి ఇద్దరు పిల్లలు కాగా 2సంవత్సరాల పాప 7నెలల బాబు.**



వైద్యుల నిర్లక్ష్యం కారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి ఓ మహిళ మృతి చెందిన ఘటన చెవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.వికారాబాద్ జిల్లా పూడూరు మండలం అంగడి చిట్టంపల్లి గ్రామానికి చెందిన చుంచు మమత భర్త శ్రీశైలం వయసు 25సంవత్సరాలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం చేవెళ్ల లోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో ఈ నెల 11 న చేరగా వివిధ పరీక్షలు చేసి పేషెంట్ కు 12 న కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు. 4 రోజులపాటు ట్రీట్మెంట్ ఇచ్చిన పిఎంఆర్ ఆసుపత్రి వైద్యులు శుక్రవారం స్వల్పంగా జ్వరం రావడంతో వైద్యులకు తెలియజేశారు. శనివారం అధికంగా జ్వరం రావడంతో వైద్యులకు సంవత్సరం ఇవ్వగా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నారు.

2






## పొన్నాల్ చిత్తరమ్మ చెరువులో లభ్యమైన పాల సంతల బాలు మృతదేహం

శామీర్ పేట్, ఫిబ్రవరి 18,(ప్రజాజ్యోతి)

శామీర్ పేట్ మండలం పొన్నాల్ గ్రామంలోని చిత్తరమ్మ చెరువులో గల్లంతైన పాల సంతల బాలు మృత దేహం మంగళవారం లభ్యమయింది. చిత్తారమ్మ చెరువులో యువకులు గల్లత్తు అయినా విషయం తెలిసిందే. ఆదివారం గల్లంతైన వారిలో బాలు మృతి దేహం మంగళవారం ఉదయం గుర్తించిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

మొయినాబాద్ ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి )



మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మొయినాబాద్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మొయినాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూపాయలు.15,01,740/- (రూపాయలు పదిహేనులక్షల ఒకవేయి ఏడువందలనలబై) విలువ గల 15 షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి అని అన్నారు. అనంతరం మొయినాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూపాయలు 14,19,000/- (రూపాయలు పద్నాలుగు లక్షల పంతొమ్మిది వేలు) విలువ గల 17 ముఖ్యమంత్రి సహాయనిది (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంధ్యారాణి, మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్, రాష్ట్ర నాయకులు షాబాద్ దర్శన్ మరియు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దెమర్రి విష్ణు శివాలయాభివృద్ధిలో వజ్రేష్ యాదవ్ కీలక పాత్ర

**-రూ.50 లక్షల టెండర్ జారీతో గజమాలతో వజ్రెష్‌కు సన్మానం**

శామీర్ పేట్, ఫిబ్రవరి 18,(ప్రజాజ్యోతి)



ఉద్దెమర్రి శ్రీవిష్ణు శివాలయాభివృద్ధికి టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ తెలిపారు. ఆలయానికి నిధులు కేటాయించడంలో వజ్రేష్ యాదవ్ కీలక పాత్ర పోషించారని అన్నారు. సోమవారం బోడుప్పల్లోని వజ్రేష్ యాదవ్ నివాసానికి తరలిన గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రెష్ యాదవ్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రిలో అక్కన్న మాదన్నలు నిర్మించిన అతి పురాతణమైన శ్రీవిష్ణు శివాలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఇట్టి విషయాన్ని వజ్రేష్ యాదవ్ దృష్టికి తీసుకెల్లామని చెప్పారు. వెంటనే ఆలయాన్ని సందర్శించిన వజ్రేష్ యాదవ్, దేవాదయ ధర్మదాయ శాఖ మంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి రూ.50 లక్షలు కేటాయించి టెండర్లు జారీ చేయించారని చెప్పారు. ఇందుకు కృతజ్ఞతగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు వజ్రేష్ యాదవ్ కు ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ బాలనర్సింహా, సీనియర్ నాయకులు విష్ణు గౌడ్, వెంకటగిరి ప్రసాద్, నల్ల ప్రభాకర్రెడ్డి, పెద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, శ్రవణ్ కుమార్, లక్ష్మన్, గోపిరెడ్డి, నర్సింలు, భవానందం,సాయికుమార్, బ్రహ్మం, శ్రీనాథ్, ఆలయ కమిటీ సభ్యులు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని సులభతరం చేసిన భారతీయ రైల్వేలు

**మహా కుంభ్ 2025 పరిచయం:**

ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహా కుంభ్ 2025 ఇప్పటికే 53 కోట్లు కంటే ఎక్కువ మంది పవిత్ర స్నానాలు (స్నానం) ఆచరించడం ద్వారా ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక క్షేత్రంగా నిలిచింది. ప్రతి రోజు లక్షలాది మంది భక్తులు రావడంతో, భారతీయ రైల్వేలు యాత్రికుల ప్రయాణాన్ని సునాయాసంగా నిర్వహించడానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. గత 3 ఏళ్లలో మహా కుంభ్ ప్రాంత అభివృద్ధికి రూ. 5,000 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, 13,000 ప్రత్యేక రైళ్లు, మరియు అభివృద్ధి చెందిన జనసంచార నియంత్రణ విధానాలు ముఖ్యమైనవి. భారతీయ రైల్వేలు ఈ విశాల ఆధ్యాత్మిక మహోత్సవాన్ని సులభతరం చేయడానికి చేస్తున్న చర్యలు ఇలా ఉన్నాయి:

1. మహా కుంభ్ 2025 కోసం విస్తృత రైల్వే కార్యకలాపాలు

లిప్రయాణానికి అంతరాయం లేకుండా రైళ్ల మార్గాల మార్పు:లి

- ప్రయాణికుల రవాణాకు ప్రాధాన్యత ఇవ్వడానికి అన్ని సరకు రైళ్లు ప్రత్యేకంగా సమర్పిత మార్గాలలో (డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ –డి ఎఫ్ సి ) మళ్లించారు.
- 200 రైళ్లను (రేక్స్) ఇంజిన్లతో కూడిన రెండు వైపులా నియమించడం వల్ల షంటింగ్ ఆపరేషన్లు నివారించబడాయి.

లిఅత్యధిక సంఖ్యలో రైళ్లు లి

- ఫిబ్రవరి 26, 2025 వరకు 13,000 ప్రత్యేక రైళ్లు ప్రణాళిక చేయబడ్డాయి, ఇందులో 16 ఫిబ్రవరి 2025 నాటికి 12,583 రైళ్లు ఇప్పటికే నడిపారు.
- లి అత్యధిక యాత్రికులను భారతీయ రైల్వేలు ఈ ఆధ్యాత్మిక క్షేత్రానికి చేర్చారు :లి
  - జనవరి 13, 2025 నుండి ప్రయాగరాజ్ కుంభ్ ప్రాంతంలో భారతీయ రైల్వేలు 3.09 కోట్ల మంది యాత్రికులను దర్శించుకున్నారు .
  - ఫిబ్రవరి 17న 18.60 లక్షల మంది, ఫిబ్రవరి 16న 18.48 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించారు. ఇది రెండు రోజుల్లోనే అత్యధిక ప్రయాణికుల కదలికలుగా నమోదైంది.
  - ఇతర ముఖ్యమైన తేది:
    - ఫిబ్రవరి 15: 14.76 లక్షల మంది
    - ఫిబ్రవరి 12: 17 లక్షల మంది
    - జనవరి 10 %డ% 11: 14 లక్షల మంది
    - జనవరి 30: 17.57 లక్షల మంది
    - జనవరి 29: 27 లక్షల మంది
    - జనవరి 28: 14.15 లక్షల మంది
    - జనవరి 14: 13.87 లక్షల మంది

2. రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యాలు:

లిఅభివృద్ధి చేసిన మౌలిక వసతులు:లి

- 9 రైల్వే స్టేషన్లలో రెండవ ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయడం ద్వారా జనసంచార నియంత్రణ.
- 48 ప్లాట్‌ఫామ్‌లు ( పి ఎఫ్ ) మరియు 21 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ( ఎఫ్ ఓ బి ) నిర్మాణం.
- 1,186 సీసీటీవీ కెమెరాలను ప్రయాగరాజ్ మేళా ప్రాంతంలోని తొమ్మిది స్టేషన్లలో ఏర్పాటు చేసి సమగ్ర నిఘా వ్యవస్థ అమలు చేసారు
- 23 శాశ్వత హోల్డింగ్ ప్రాంతాలు వేచి ఉన్న ప్రయాణికులను నిర్వహించేందుకు ఏర్పాటు.
- ప్రధాన స్టేషన్లలో 12 భాషల్లో ప్రకటనలు:
  - ప్రయాగరాజ్, నైనీ, చెయోకి, మరియు సుబేదార్గంజ్ స్టేషన్లలో అమలు.

లిటికెటింగ్ సంస్కరణలు:లి

- మొత్తం 554 టికెట్ కౌంటర్లు, అందులో 151 మొబైల్ %ఖు% టికెట్ పాయింట్లు, టికెటింగ్ వ్యవస్థను వేగవంతం చేయడం.

3. ప్రధాన రైల్వే మౌలిక వసతుల అప్‌గ్రేడ్‌లు:

- మొత్తం రూ. 3,700 కోట్ల పెట్టుబడి ప్రధాన రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి.
- బనారస్–ప్రయాగరాజ్ రైలు మార్గం డబ్లింగ్ (ఒక కొత్త గంగా వంతెనతో సహా).
- ఫాఫమౌ–జంఘాయి రైలు మార్గాన్ని విస్తరించడం.
- 21 కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జిలు (ఆర్ ఓ బి ) మరియు రోడ్ అండర్ బ్రిడ్జిలు ( ఆర్ యూ బి ) నిర్మాణం.

లియాత్రికుల సులభ ప్రయాణానికి రంగుల గుర్తింపు వ్యవస్థ:లి

- ఎరుపు: లక్నో, అయోధ్య, వారణాసి
- నీలం: డీడీయూ, ససారామ్, పాట్నా
- పసుపు: మణిక్‌పూర్, ఝాన్సీ, సత్నా, కట్నీ (మధ్యప్రదేశ్ ప్రాంతం)
- ఆకుపచ్చ: కాన్పూర్, అగ్రా, ఢిల్లీ

4. భద్రతా %డ% జనసంచార నియంత్రణ:

- లినియంత్రణ కేంద్రాల ఏర్పాటు:లి స్టేషన్ స్థాయి, డివిజన్ స్థాయి, జోన్ స్థాయి, రైల్వే బోర్డు స్థాయిల్లో ప్రత్యేక మానిటరింగ్ కేంద్రాలు.
- లిభద్రతా పరిరక్షణ:లి
  - 13,000 రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్ పి ఎఫ్ ) సిబ్బంది.
  - 10,000 ప్రభుత్వ రైల్వే పోలీస్ ( జి ఆర్ పి ) మరియు పారామిలిటరీ సిబ్బంది.
  - 3,000ం రైల్వే నడిపే సిబ్బంది మోహరింపు.

53 కోట్ల పవిత్ర స్నానాలు ఇప్పటికే పూర్తయిన మహా కుంభ్ 2025 కోసం, భారతీయ రైల్వేలు భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక రైళ్ల నుండి అత్యాధునిక జనసంచార నియంత్రణ చర్యల వరకు, ప్రపంచంలోని అతి పెద్ద ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాన్ని భక్తులు దర్శించుకునేందుకు భారతీయ రైల్వేలు సమర్థవంతంగా నిర్వహించేందుకు నిరంతరం శ్రమిస్తున్నాయి.

# ఫ్యామిలీ ప్లానింగ్ వికటించి మహిళా మృతి

**చేవెళ్ల ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):**

వైద్యుల నిర్లక్ష్యం కారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి ఓ మహిళ మృతి చెందిన ఘటన చెవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.వికారాబాద్ జిల్లా పూడూరు మండలం అంగడి చిట్టంపల్లి గ్రామానికి చెందిన చుంచు మమత భర్త శ్రీశైలం వయసు 25సంవత్సరాలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం చేవెళ్ల లోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో ఈ నెల 11 న చేరగా వివిధ పరీక్షలు చేసి పేషెంట్ కు 12 న కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు. 4 రోజులపాటు ట్రీట్మెంట్ ఇచ్చిన పిఎంఆర్ ఆసుపత్రి వైద్యులు శుక్రవారం స్వల్పంగా జ్వరం రావడంతో వైద్యులకు తెలియజేశారు. శనివారం అధికంగా జ్వరం రావడంతో వైద్యులకు సంవత్సరం ఇవ్వగా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నారు. ఆదివారం పరిస్థితి విషమించడంతో బీపీ తగ్గింది దీంతో భర్త చికిత్స ఆగ్రహం వ్యక్తం చేయగా అప్పటికే జ్వరం కారణంగా శరీర భాగాలన్నీ అవయవాలకు ఇన్ఫెక్షన్ సోకింది బీపీ చాలా తక్కువ కావడంతో పరిస్థితి విషమించడంతో ఫిబ్రవరి 16న సాయంత్రం ఐదు గంటలకు పేషంటును ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లాలని రిఫర్ చేస్తు డిశ్చార్జ్ చేసి చేతులెత్తేశారు. కుటుంబ సభ్యులు మమతను ఎలాగైన బ్రతికించుకోవాలని హైదరాబాద్ లోని ప్రీమియర్ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ ఐదు రోజుల్లో మమత బాడీలో ఇన్ఫెక్షన్ కారణంగా



ఆర్గాన్స్ పూర్తిగా దెబ్బతిన్నాయని కోల్కొవడం కష్టమని వైద్యులు నిర్ధారించారని భాదితుల బంధువులు చెబుతున్నారు. ఖర్చుకు వెనుకాడ ప్రీమియర్ ఆసుపత్రిలో వైద్యం చేయించినప్పటికి ఫిబ్రవరి 17 చనిపోయారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు కాగా 2సంవత్సరాల పాప 7నెలల బాబు ఉన్నారు.

**మృతదేహంతో ఆసుపత్రి ముందు ధర్నా**

చేవెళ్ళలోని పిఎంఆర్ ఆస్పత్రి వైద్యుల యాజమాన్యం నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైందని మృతురాలి బంధువులు మండిపడుతూ ఇందుకు నిరసనగా ఆసుపత్రి ముందు డెడ్ బాడీ ఉంచి న్యాయం చేయాలని ధర్నా నిర్వహించారు.విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు నలుగురు (ఇద్దరు మహిళలు) ఎస్సైలు ఓ సిఐ సిబ్బందితో కలిసి హుటా హుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం సమాధానాన్ని నిరసిస్తూ మృతురాలి బంధువులు హైదరాబాద్– బీజాపూర్ జాతీయ రహదారిపై డెడ్ బాడీతో ఆందోళన చేయబోగా పోలీసులు సముదాయించగా ఆసుపత్రి ముందు ఉంచి ధర్నా చేశారు.

**ప్రాణం ఖరీదు 20 లక్షలు**

మహేందర్ రెడ్డి ఆసుపత్రి యాజమాన్యం చేసిన తప్పుకు మహిళ ప్రాణం ఖరీదు 20 లక్షల పరిహారాన్ని భాధిత కుటుంబానికి యాజమాన్యం డబ్బు ఇచ్చేందుకు ఒప్పుకున్నట్లు ఆరోపిస్తున్నారు. ప్రీమియర్ ఆసుపత్రిలో అయిన వైద్య ఖర్చు చెల్లిస్తామని మిగతా అమౌంటు చెక్కుల రూపంలో పిల్లల పేరున ఫిక్స్ డిపాజిట్ చేస్తామని ఒప్పుకున్నట్లు మధ్యవర్తి నాయకులు మమత భర్త, మమత తండ్రికి చెప్పారని తెలిసింది. ఈ ఒప్పందానికి అంగీకరించి మమత బంధువులు డెడ్ బాడీని ఆసుపత్రి ముందు నుంచి స్వగ్రామం వికారాబాద్ జిల్లా, పూడూరు మండలం, అంగడి చిట్టంపల్లిలో అంత్యక్రియల నిమిత్తం తీసుకెళ్లారు.

**ఆసుపత్రి ముందు మిన్నంటిన రోదనలు**

ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యుల రోదనలో మిన్నంటాయి. తెలిసి తెలియని వయసులో తల్లిని కోల్పోయిన ఆ పసి కందులను చూసి ప్రతి ఒక్కరిని కలిచి వేసింది తల్లిని కోల్పోయిన వారిని అత్తా మామ బంధువులు ప్రతి ఒక్కరిలో కన్నీరు ఆగడం లేదు. పిల్లలు కాకుండా ఆపరేషన్ చేయమంటే మా బిడ్డను చంపారని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కూడా ఇక్కడ ఇలాంటి ఘటనలే జరిగాయని తెలిపారు.

# విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదగాలి

**- మాజీ పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత**

**- వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా అన్యువల్ డే వేడుకలు**

**చేవెళ్ల ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):**





విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ శివారులోని వివేకానంద ఇంటర్ నేషనల్ పాఠశాలలో అన్యువల్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.....విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అలవర్చుకొని చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సమయం ఎంతో విలువైనదని అనవసర విషయాల కోసం విలువైన సమయాన్ని వృథా చేయొద్దని కోరారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారని వారు కలలుగన్నట్టుగా బాగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని నేటి యువత కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్కూల్లో ఉన్నటువంటి విద్యా విధానాలు దేశంలో కెల్లా అతి ఉన్నతంగా ఉన్నాయని వారు కొనియాడారు. అలాగే కార్యక్రమం ముందు స్కూల్ సాంగ్ ఇనాగ్రేషన్ చేశారు. అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సంస్కృతి కార్యక్రమాలు అందరికీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పురం దాస్, చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, పాఠశాల చైర్మన్ కొరడాల నరేష్, సెక్రెటరీ లవణ్య, డైరెక్టర్ హనుమంతరావు, డీన్ మౌనిక వెంకట్, ప్రిన్సిపాల్ అర్చన రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వేణు కుమార్, మేనేజర్ మెంబర్ నరేష్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ దొంగతనం కేసులో ఇద్దరి నిందితుల అరెస్టు

**సిఐ వెంకట్ రెడ్డిని, సిబ్బందిని అభినందించిన డిసిపి కోటిరెడ్డి**

**శామీర్ పేట్, ఫిబ్రవరి 18,(ప్రజాజ్యోతి)**

సెల్ ఫోన్ దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను జీనోమ్ వ్యాలీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సంఘటన తుర్కపల్లిలోని జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... తుర్కపల్లి కి చెందిన హరికృష్ణ తుర్కపల్లిలోని భారత్ బయోటెక్ కంపెనీలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రోజువారి లాగే పని నిమిత్తం కంపెనీలో వెళ్లి విధులు ముగించుకొని, నడుచుకుంటూ ఫోన్ మాట్లాడుకుంటూ ఇంటికి వస్తున్న సమయంలో ఇద్దరు దుండగులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఫోన్ లాక్కొని పారిపోయారు. హరికృష్ణ జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. సీఐ వెంకట్ రెడ్డి నేతృత్వంలో విచారణ చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాలు తో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గంట వ్యవధిలోని ఇద్దరి నిందితులను పట్టుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితులు తుర్కపల్లి గ్రామానికి చెందిన చీర్ల ఠాగూర్ ( 22), చీర్ల శ్రీశైలం ( 24) గా గుర్తించారు. వారి వద్ద నుంచి ఒక సెల్ ఫోను, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.ఈ కేసు చేదనలో చురుగ్గా పనిచేసిన సీఐ వెంకటరెడ్డి, సిబ్బంది జంగయ్య, చందు, యాదగిరి, లక్ష్మణ్ లను మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి,ఏసిపి రాములు అభినందించారు.

## మాజీ సర్పంచ్ రాజునాయక్ మాతృమూర్తి ప్రథమ వర్ధంతి

**పాల్గొన్న జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



**యాచారం**

నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవాత్ రాజునాయక్ మాతృమూర్తి రూప్లీ బాయ్ ప్రథమ వర్ధంతి వేడుకలు మంగళవారం బొల్లిగుట్టతండాలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష ఇతర బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని రూప్లి బాయ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు. ఆమె కుమారుడు చిన్న వయసులోనే ప్రజల ఆదరణ పొంది సర్పంచ్ గాను, ఆమె కోడలు వర్త్యావత్ రజిత ఎంపీపీ గాను ఎంపీటీసీ గాను ప్రజల మన్ననలు పొందేలా ప్రజలకి సేవలు అందించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మాజీ ఎంపీపీ కృపేష్, జర్కొంరాజు, చిక్కుడు గుండాలు, మాజీ సర్పంచ్ మారోజు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ హాబీబుద్దిన్, కాలే మల్లేష్, ఆకుల యాదగిరి, కాజు మహమ్మద్, లిక్కి నర్సింహారెడ్డి, జిల్లా రాములు, పాలకూర్ల లక్ష్మీపతి గౌడ్, కల్లూరి శివ, మాజీ సర్పంచ్ జగదీష్ నాయక్, బోద అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పనుల వివరాలు పక్కాగా నమోదు చేయాలి

**- ఎంపీడీఓ నరేందర్ రెడ్డి**

**- కూలీలతో ఉపాధి హామీ పనుల పరిశీలన**

**- ఉపాధి హామీ పనుల్ని సద్వినియోగం చేసుకోవాలి**



యాచారం, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): రూపొందించిన ప్రణాళిక మేరకు ఉపాధి హామీ కూలీలందరికీ క్రమం తప్పకుండా పనులు కల్పించేలా సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో మల్కీజుగుడ, మేడిపల్లిలో ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న పనులు, నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. పనుల వివరాలు కూలీలను అడిగి తెలుసుకున్నారు. కొలతల ప్రకారం పని వివరాలను పక్కాగా రికార్డుల్లో నమోదు చేయడంతో పాటు మస్టర్ లలో కూలీల వివరాలు నమోదు చేయాలని ఎంపిడిఓ సూచించారు. వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ పనుల్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు. కూలీలు అంతా ఉపాధి హామీ పనుల్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నర్సరీల్లో మొక్కల పెంపకం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఓ లింగయ్య కూలీలు ఉన్నారు.

## బట్టు పుష్పలత కుటుంబానికి న్యాయం చేయాలి

**- సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా**



యాచారం, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): బట్టు పుష్పలత కుటుంబానికి న్యాయం చేయాలని నల్లవెల్లి గ్రామ పంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ ఐద్వా జిల్లా కార్యదర్శి సుమలత మాట్లాడారు. నల్లవెల్లి గ్రామానికి చెందిన బట్టు శ్రీరాములును కుంట్లూరు గ్రామానికి చెందిన పుష్పలతను గత ఏడాది మే 24న వివాహం చేసుకుందని దంపతులకి ఒక కుమారుడు కూతురు ఉన్నారని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు బట్టు శ్రీరాములు మంచాల మండలం రంగాపూర్ లో లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని అనంతరం అతనికి సంబంధించిన ఆస్తి వివరాలు, ఇల్లు సంబంధించిన విషయంలో శ్రీరాములు అన్నయైన శంకరయ్య ఆస్తి మొత్తం తన దగ్గర ఉంచుకొని పుష్పలతకు తన భర్తకు సంబంధించిన ఆస్తి వివరాలు ఇవ్వకుండా ఇంటిదగ్గర రానీయకుండా ఇబ్బందులు గురి చేస్తున్నాడని అన్నారు. తక్షణమే పుష్పలతకి రావాల్సిన ఆస్తులు వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున అన్ని రాజకీయ పార్టీల నాయకులను ప్రజాసంఘాల నాయకులతో తన ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వీర రాఘవరెడ్డిని కస్టడీకి తీసుకున్న మొయినాబాద్ పోలీసులు

**మొయినాబాద్ ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి )**

చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్, రామరాజ్యం సైన్యం పేరుతో, ఓ సంస్థను నడుపుతున్న ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లా వనపర్తికి చెందిన వీర రాఘవరెడ్డిని , మంగళవారం నుంచి మూడు రోజులపాటు వీర రాఘవరెడ్డిని విచారించనున్న పోలీసులు మొయినబాద్ పోలీస్ స్టేషన్లలో విచారణ చేయనున్న పోలీసు అధికారులు, సీన్ రీ కన్స్ట్రక్షన్ కోసం వీర రాఘవ రెడ్డిని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కి నిందితుడిని పట్టుకొచ్చారు. రంగరాజన్ పై దాడి కేసులో నిందితుడు వీర రాఘవరెడ్డిని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కస్టడీలో విచారణ చేపట్టారు.

# భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా




**నారాయణపేట**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాయత్రి నగర్ కాలనిలో జిల్లాలోని బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉంటుందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ను ప్రారంభించి సంవత్సరా కాలం పూర్తి అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తో కలిసి హాజరైయ్యారు. వారికి భరోసా సెంటర్ పనితీరు గురించి వివరించి సంవత్సర కాలంలో భరోసా సెంటర్లో మొత్తం 71 కేసులు నమోదు కాగా ఫోక్సో గ్రేవ్-51, నాన్ గ్రేవ్-09, రేప్ కేసులు-11 నమోదు చేసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ,కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కోసి భరోసా సెంటర్ టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి కేకును అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నారాయణపేట జిల్లాలోని బాధిత మహిళలకు, అమ్మాయిలకు అండగా ఉంటూ వారికి నిరంతరం రక్షణ కల్పించాలని, బాధితులకు న్యాయపరమైన సూచనలు, కౌన్సిలింగ్ అందించి వీటితోపాటు భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి వారికి సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడేలా చూడాలని భరోసా సెంటర్ టీం సభ్యులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు, బాలికలకు న్యాయం జరిగేలా చూడటం జరుగుతుంది అని భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయన్నారు. హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు.లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాలకు లేదా బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ మరియు భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న ఉండాలని భరోసా సెంటర్ సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో భరోసా డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు,డి పి ఆర్ ఓ రషీద్, భరోసా సెంటర్ ఇంచార్జ్ ఎస్ఐ సునిత, కోఆర్డినేటర్ ప్రమీల, దేవి,డి సి పి యు తిరుపతయ్య, చైల్డ్ లైన్ నరసింహులు, సఖి సెంటర్ నుండి రమాదేవి, కవిత సిడబ్ల్యూసి నుండి కమల నరేష్ పాల్గొన్నారు.

# సొంత నిధులతో 32 సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన దాత్రినాథ్ గౌడ్

**శేరిలింగంపల్లి**



హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ ఫేస్ 1 %ఊ% 2 అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మెరకు యువ నాయకులు నిమ్మల దాత్రినాథ్ గౌడ్ స్వంత నిధులు రూ.4 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాల ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ...జనప్రియ నగర్ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు దాత్రి నాథ్ గౌడ్ స్వంత నిధులతో 4 లక్షలు వెచ్చించి 32 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయం అని,దాత్రి నాథ్ గౌడ్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. మంగళవారం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాత్రి నాథ్ గౌడ్ ని ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని, ప్రతి ఒక్కరికి, ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచారు అని,సమాజ హితం ప్రతి ఒక్కరు ఎంతో కొంత దాతృత్వం చేయాలని, సమాజ హితం పాటుపడాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు, కాలనీ లలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయి అని,కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభినందనీయం అని,సీసీ కెమెరా ల ఏర్పాటుకు చొరవ తీసుకోవడం చాల గొప్ప విషయం అని,శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని ,సీసీ కెమెరాల ఏర్పాటు పై కాలనీ వాసులకు విస్తృత ప్రచారం తో అవగాహన కలిపిస్తున్నారని ,ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని, సీసీ కెమెరాల వలన కేస్ ల పరిష్కారం సులువు అవుతుంది అని,నేర శోధన ,నేర నివారణ కు ఎంతో తోడ్పడతాయి అని ,కావున అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతు కృషి గా ఎమ్మెల్యే ఫండ్ (సీడీపీ) ద్వారా 1 కోటి రూపాయలు కేటాయించడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.మహిళల,ప్రజల రక్షణకు,దొంగతనాలు ల్అరికట్టడానికి సి.సి.కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతుంది. అని ,24 గంటల పాటు నిరంతరం పనిచేసే నిఘా నేత్రలను ప్రతి కాలనీ,బస్తీలో ఏర్పాటు చేసుకోవాలి అని ,.. ప్రతి కాలనీలో,బస్తీలో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంవలన దొంగతనాలు,నేరాలు జరిగినపుడు పోలీసులకు నేరస్తులను గుర్తించడంలో, కీలక సమయం లో సాక్ష్యంగా ఎంతగానో ఉపయోగపడుతాయి అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మాణిక్యం, జనప్రియ నగర్ ఫేస్ 1 ప్రెసిడెంట్ జయసూర్య,మల్లికార్జున్, సుధాకర్,దాసు,ప్రవీణ్, శ్రీనివాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నూతన సిఐ రాజేష్‌కు శుభాకాంక్షలు వెల్లువ

**కూకట్ పల్లి**



కూకట్ పల్లి నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన రాజేష్ ను మంగళవారం భారతీయ జనతా పార్టీ నేతలు కలిసి శాలువతో సత్కరించి, పుష్పగుచ్చాలను అందజేస్తూ శు భాకాంక్షలు తెలిపారు. ఈ నేరాల నియంత్రణకు సహకరించాలని సిఐ సూచించారు. ఈ నేపథ్యంలో ఎస్సై సతీష్ రెడ్డి ని శాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ వంశీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భాసజెర్ రెడ్డి, నేతలు మల్లికార్జున్ రెడ్డి, సిహెచ్. వేణుగోపాల్, బి.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతికి ప్రభుత్వ నిధులు మంజూరు

**సంఘ నాయకులకు చెక్కులు అందజేసిన చేవెళ్ల ఆర్డీవో**

**చేవెళ్ల**



చేవెళ్ల డివిజన్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా పోతుగల్ గ్రామం, షాబాద్ మండలము కొండకల్ గ్రామము,శంకర్ పల్లి మండలాలకు గాను తెలంగాణ ప్రభుత్వం తరపున సేవాలాల్ జయంతి ఉత్సవాల ఖర్చుల నిమిత్తం చేవెళ్ళ డివిజన్ కు రూ.44 వేలు మంజూరు చేశారని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ తెలిపారు. మంజూరైన నిధులను రూ.22వేలు పోతుగల్ గ్రామం శ్రీ సద్గురు సేవాలాల్ సంఘం అధ్యక్షులు కేతావత్ రవీందర్ కు రూ.22 వేల చెక్కు అందజేశారు. మిగతా రూ.22 వేలు కొండకల్ తండ గ్రామం ఖర్చులకు చెక్కులు ఇచ్చారు.

## క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు

**- ఇంటి వద్ద క్యాన్సర్ చికిత్స సేవలు ప్రారంభం**

**- అందుబాటులో 24/7 వ్యక్తిగత వైద్య సేవలు**

**శేరిలింగంపల్లి**



క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులకు అడుగు పడింది. ఆంకాలజీ రంగంలో అగ్రగామిగా ఉన్న పి ఐ క్యాన్సర్ కేర్ దేశంలోనే మొదటిసారి ఇంటి వద్ద క్యాన్సర్ చికిత్స సేవలను ప్రారంభించింది.ఈ సందర్భంగా పి ఐ క్యాన్సర్ కేర్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్, చీఫ్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ భరత్ పటోడియా మాట్లాడుతూ ఈ వినూత్న కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌లోని క్యాన్సర్ రోగులకు 24/7 వ్యక్తిగత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రోగులు కీమోథెరపీ, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్, క్యాన్సర్ సంబంధిత టీకాలు వంటి అత్యుత్తమ వైద్య సేవలను హాస్పిటల్‌కి వెళ్లకుండా ఇంటి వద్ద పొందే అవకాశం కలదన్నారు. సంప్రదాయంగా హాస్పిటళ్లలో చికిత్స పొందడం క్యాన్సర్ రోగులకు మానసిక ఒత్తిడిని పెంచే అవకాశం ఉందన్నారు. ఆ బాధలను తగ్గించేందుకు ఇంటి వద్ద క్యాన్సర్ కేర్ సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ సేవల ద్వారా రోగులు కుటుంబ సభ్యుల మధ్య సౌకర్యవంతమైన వాతావరణంలో అత్యుత్తమ వైద్య సహాయాన్ని పొందగలుగుతారని చెప్పారు. క్యాన్సర్‌తో పోరాడటంలో మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమన్నారు. ఇంట్లో చికిత్స తీసుకోవడం వల్ల ఆ సౌకర్యం ఉంటుందన్నారు. ఇంటి వద్ద క్యాన్సర్ చికిత్స తీసుకోవడం వల్ల రోగులు ప్రయాణ అసౌకర్యాన్ని అధిగమించవచ్చన్నారు. హాస్పిటల్‌లో వేచి చూడాల్సిన సమయం తగ్గుతుందన్నారు. చికిత్స ఖర్చులు గణనీయంగా తగ్గుతాయన్నారు. ఈ విధానంలో అత్యుత్తమ వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కీమోథెరపీ అవసరమైన రోగులకు ల్యాబ్ టెస్టులు, టెలీహెల్త్ కన్సల్టేషన్ సేవలు ఇంటి వద్దే అందుబాటులో ఉంటాయన్నారు. ప్రత్యేక నర్సింగ్ బృందం క్రమంగా కీమోథెరపీ చికిత్స నిర్వహిస్తూ.. రోగుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. హాస్పిటల్ స్థాయి సేవలను ప్రత్యేకమైన డిజిటల్ పరికరంతో అందిస్తున్నామని చెప్పారు. ఈ పరికరం ఐదు ప్రధాన హెల్త్ పారామీటర్స్ ను డాక్టర్‌కు రిపోర్ట్ చేస్తుందన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ కూడా నిపుణులైన బృందం ద్వారా ఇంటి వద్ద నిర్వహించనున్నామని తెలిపారు. రిపోర్ట్‌ల ఆధారంగా అవసరమైన ఫాలో-అప్ పరీక్షలు, చికిత్సలు సూచించబడతాయని చెప్పారు. పి ఐ క్యాన్సర్ కేర్ ద్వారా క్యాన్సర్ సంబంధిత టీకాలు కూడా ఇంటి వద్ద ఇవ్వనున్నామని తెలిపారు. టీకా పొందిన రోగులను 30 నిమిషాల పాటు పర్యవేక్షించనున్నామని తెలిపారు.

## నాగర్ కర్నూల్ డిటిఓ కు గౌరవ డాక్టరేట్

**బొగ్గు ఆధారిత ఫ్లై యాష్ ప్రభావం పై పరిశోధన**

**ఉస్మానియా యూనివర్సిటీ ద్వార డాక్టరెట్ పొందిన చిన్న బాలు నాయక్**

**డాక్టరెట్ పొందడం ఆనందంగా ఉంది**

**డి టి ఓ చిన్న బాలు నాయక్**

**నాగర్ కర్నూల్**



ఉస్మానియా యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ భాగంలో బొగ్గు ఆధారిత ఫ్లై యాష్ యొక్క వైవిధ్యమైన ప్రభావం పై పరిశోధనలు జరిపి మెటల్ మాట్రిక్స్ మిశ్రమ పదార్థం కోసం ప్రొఫెసర్ ఆర్.రాజేంద్ర పర్యవేక్షణలో డిస్క్ బ్రేక్ పని తీరుపై జరిపిన ప్రయోగాత్మక ప్రక్రియలో నాగర్ కర్నూలు జిల్లా డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ అధికారి (డిటిఓ)ఎల్. చిన్న బాలు నాయక్ డాక్టరేట్ పట్టా పొందారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రస్తుత సూర్యాపేట జిల్లాలోని మారు మూల ప్రాంతమైన యతిరాజా తండకు చెందిన చిన్న బాలు నాయక్ కష్టపడి చదివి ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దులోని యతిరాజా తండాలో చిన్న వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి ఒక మంచి ప్రభుత్వ ఉద్యోగిగా పేరు సంపాదించుకున్న బాలు నాయక్ రామాపురం లో విద్యాను అభ్యసించి హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా ఇన్ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ చదివారు,ఆ తర్వాత బీటెక్ కోసం శ్రీ నిధి ఇన్స్టిట్యూట్ సైన్స్ ఆఫ్ టెక్నాలజీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదివి అనంతరం మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇన్ ప్రొడక్షన్ టెక్నాలజీ స్పెషలైజేషన్ ఉస్మానియా యూనివర్సిటీలో చదివారు.మొదట తమిళనాడులోని మైనింగ్ శాఖలో నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎస్ ఎల్ సి ఎల్)వైజాగ్ స్టీల్ ప్లాంట్ జూనియర్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ అసిస్టెంట్ మేనేజర్ గా ప్రమోషన్ పొంది ఆ తర్వాత ఏపీపీఎస్సీ ద్వారా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్గా 2012 లో ప్రభుత్వ ఉద్యోగం పొంది హైదరాబాద్ కు వచ్చిన బాలు నాయక్ రంగారెడ్డి జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించి అక్కడి నుండి ప్రమోషన్ పొంది నాగర్ కర్నూల్ డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ అధికారి (డి టి ఓ)గా విధులు నిర్వహిస్తున్నారు.చదువుపై ఎంతో శ్రద్ధా శక్తి కలిగిన చిన్న బాలు నాయక్ ఓవైపు ఉద్యోగం చేస్తూనే మరోవైపు చదువుపై ఆసక్తితో ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ ఆర్.రాజేంద్ర పర్యవేక్షణలో మెటల్ మెట్రిక్స్ మిశ్రమ పదార్థం కోసం డిస్క్ బ్రేక్ పని తీరుపై జరిపిన ప్రయోగాత్మక ప్రక్రియలో పరిశోధనలు జరిపి డాక్టరేట్ పట్టా పొందడం విశేషం.

-పరిస్థితులను అణువుగా మలుచుకొని ముందుకు సాగాలి

-డాక్టరెట్ పొందడం ఆనందంగా ఉంది

-డి టి ఓ చిన్న బాలు నాయక్

డాక్టర్ రెడ్ పొందిన డిటిఓ చిన్న బాలు నాయక్ మీడియాతో మాట్లాడుతూ పొందడం తనకు ఎంతో ఆనందంగా ఉందని,ఏ పరిస్థితిలోనైనా ఎవరైనా సరే విద్యను నిర్లక్ష్యం చేయకుండా అన్ని పరిస్థితులను తమకు అనువుగా మలుచుకుని ముందడుగు వేయాలని సూచించారు.

## ట్రాన్స్ఫార్మర్ పాత బురుజు వద్ద ఏర్పాటు

**నాగర్ కర్నూల్**




నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రం పాత బజార్ లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను బొడ్రాయి పండుగ నేపథ్యంలో మంగళవారం అక్కడి నుంచి అచ్చంపేట కేంద్రంలో ఉన్న పాత బురుజు వద్ద మార్చడం జరిగిందని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట అభివృద్ధి లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నామని చైర్మన్ వ్యాఖ్యానించారు. అచ్చంపేట పట్టణంలో పలు సమస్యలపై శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట అభివృద్ధి తమ అభిమతం అని చైర్మన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన వెంట కౌన్సిలర్ ఆకుల లావణ్య వెంకటేష్, సీనియర్ నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు

## కోనగట్టులో వైభవంగా పూర్ణాహుతి

**కోనగట్టు క్షేత్రంలో గోశాల నిర్మాణం**

**మూడు రోజులపాటు కొనసాగిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు**

**చేవెళ్ల**




చేవెళ్ల కొనగట్టు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు మూడవరోజు వైభవంగా కొనసాగాయి. ఆలయ ధర్మకర్త సున్నపు వసంతం ప్రధాన అర్చకులు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం అమ్మవారికి పూజలు నిర్వహించారు. అభిషేకము అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో రుద్ర హెూమంలో పాల్గొన్నారు. మూడు రోజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజున పూర్ణాహుతి కార్యక్రమంతో ఘనంగా బ్రహ్మోత్సవాలు ముగిశాయి. బ్రహ్మోత్సవాలకు చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి నైవేద్యాన్ని సమర్పించారు. కొనగట్టు అలయ క్షేత్రంలో గోశాల నిర్మాణం చేశారు. నిర్మాణానికి చేవెళ్ల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు అనంత్ రెడ్డి విరాళం అందించిన నేపథ్యంలో గోశాలను ఆలయ కమిటీ వారు అనంత్ రెడ్డి చేతిలో మీదుగా ప్రారంభించారు. అనంతరం గోవులను గోశాల్లోకి ప్రవేశం చేయించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆనంద్, మాణిక్యం, శ్రీనివాస్ చారి, కవాడి శ్రీధర్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మద్దెల శ్రీనివాస్, పాండురంగారెడ్డి, వివిధ పార్టీల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి






**నారాయణపేట**

నారాయణపేటలో ఈనెల 21న వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నారని,సీఎం పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.మంగళవారం నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలలో సీఎం పర్యటన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్ష జరిపారు.ఈనెల 21న మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ లో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా లో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారని,అక్కడి నుంచి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, అలాగే జిల్లా మహిళా సమాఖ్య భావన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని, అనంతరం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలలో వంద పడకల ఎం సి హెచ్ (మదర్ అండ్ చైల్డ్ హెల్త్) విభాగంతో పాటు నర్సింగ్ కళాశాల, ఇతర అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభాలు శంకుస్థాపనలు చేస్తారని, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల తర్వాత కళాశాల ముందు భాగంలో ఏర్పాటుచేసే పబ్లిక్ మీటింగ్ లో ముఖ్యమంత్రి పాల్గొంటారని,తిరిగి సాయంత్రం ముఖ్యమంత్రి హైదరాబాద్ బయలుదేరతారని కలెక్టర్ తెలిపారు.అయితే ముఖ్యమంత్రి సింగారం చౌరస్తా నుంచి మెడికల్ కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు దగ్గరుండి పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు.సింగారం నుంచి అప్పక్ పల్లి వరకు రోడ్డుతో పాటు ఇరువైపులా స్థలాన్ని శుభ్రంగా మార్చాలని తెలిపారు. ముఖ్యమంత్రితోపాటు కార్యక్రమంలో పాల్గొనే వివిఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలని, మధ్యాహ్న భోజనం మెడికల్ కళాశాలలోనే ఏర్పాటు చేయాలని, భోజనాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ పరిశీలించాలని ఆమె చెప్పారు.ముఖ్యమంత్రి నారాయణపేటకు చేరుకున్న మొదలు నుంచి తిరిగి వెళ్లే వరకు ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనీ, ఎవరెవరికి ఏఏ బాధ్యతలు అప్పగించారో వారు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు.శాఖల వారీగా అధికారులకు కేటాయించిన విధులు బాధ్యతలను కలెక్టర్ చదివి వినిపించారు. పబ్లిక్ మీటింగ్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవికాలం మొదలైందని, మీటింగ్ కు వచ్చే జనాలకు తాగునీటి వసతి పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. డిఆర్డిఏ, టీజీ ఎమ్ ఐ డి సి,వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉన్నాయని ఆయా శాఖల అధికారులు ప్రోటోకాల్ పాటించాలని సూచించారు.ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పోలీసు శాఖ పరంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను, ముఖ్యంగా పటిష్ట భద్రత ఏర్పాట్లను చేస్తామన్నారు.కార్యక్రమంలో ఆర్డిఓ రామ్ చందర్ నాయక్,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్,టీజీఎమ్ఐడిసి ఈ ఈ సురేందర్ రెడ్డి, ఎస్.ఈ జైపాల్ రెడ్డి, ఆర్టీవో మేఘా గాంధీ,డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు,అన్ని మండలాల తహాసిల్దారులు పాల్గొన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎస్. పి. యోగేష్ గౌతమ్ సింగారం చౌరస్తాలో గల పెట్రోల్ బంక్, జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ స్థలాన్ని, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి






**నారాయణపేట**

- విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా కొనసాగించాలి
- రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్ ను జిల్లాలలో ఏర్పాటు చేయాలి
- 5 రోజులలో అదనపు భూ వివరాల నమోదు పోర్టల్ లో పూర్తి చేయాలి
- ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి
- వేసవిలో త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు
- ప్రజలు పదే పదే రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు
- ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.మంగళవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.విద్యుత్ పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు.సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదుర య్యాయని,ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు.మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు.రైతు భరోసా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడే సహాయం అందిందని, 63% పట్టాదారులు సహాయం పొందారని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమి గా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు.రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు.యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు.యాసంగి సాగు నీటి సరఫరా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,. ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు.

ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు.వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై సిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు.మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకొవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.

రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని,ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్మార్ట్ ని ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ సిక్రా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో నీటి సరఫరాకు ఎలాంటి అటంకం లేదని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో ట్రైని కలెక్టర్ గారిమా నరుల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**వనపర్తి,**

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నిర్మిస్తున్న నూతన సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణం పనులను మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. మార్కెట్ ఉపయోగం లోకి వస్తే ఎంతోమంది చిరు వ్యాపారులకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.వనపర్తి జిల్లా కేంద్రానికి, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి మధ్యలో ఉండే ఖిల్లా ఘనపురం మండల కేంద్రం అన్ని రకాల వ్యాపారాలకు నెలవుగా ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల వారికి, గిరిజనులకు ఇక్కడ వ్యాపారాలు చేసుకోవడానికి అనువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఖిల్లా ఘనపురం తో పాటు పెద్దమందడి, మూసాపేట్, బిజినపల్లి, భూత్పూర్, మండలాల ప్రజలు అనునిత్యం ఇక్కడికి వస్తూ ఉంటారని ఆయన అన్నారు. వ్యాపారాలకు అణువుగా ఉండే మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీఇచ్చారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రకాష్, రాజు, రమేష్, జయాకర్, లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన అభిషేక్ -హర్షం వ్యక్తం చేసిన జిల్లా ప్రజలు

**నాగర్ కర్నూల్**




హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న 11వ తెలంగాణ స్టేట్ యూత్ అథ్లేటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని తిమ్మాజీపేట మండలం గొరిట గ్రామానికి చెందిన పి.అభిషేక్ అండర్ 20 ట్రిపుల్ జంప్ విభాగంలో స్వర్ణ పథకం సాధించాడు.ఈ సందర్భంగా స్వర్ణ పథకం సాధించిన అభిషేక్ ను అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ స్వాములు, అసోసియేషన్ సభ్యులు,గోరిట గ్రామస్థులు, తల్లి దండ్రులు అభినందించారు.

## నూతన మున్సిపల్ భవన పనులను పరిశీలించిన చైర్మన్




**నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవనాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ఎస్సీ, ఈ ఈ, డి ఈ ఈ మున్సిపల్ కమిషనర్ యాదయ్య తో కలిసి నిర్మాణంలో ఉన్న మున్సిపల్ నూతన భవన పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా స్టేడియం అభివృద్ధి పనుల కొరకు 10 కోట్ల రూపాయల నిధులతో త్వరలో చేయనున్న రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియంలో అభివృద్ధి పనులకు సంబంధిత అధికారులతో కలిసి మున్సిపల్ చైర్మన్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ అచ్చంపేట అభివృద్ధి లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సహాయ సహకారాలతో ముందుకు వెళ్తున్నట్టు స్థానిక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు స్పష్టం చేశారు. అదేవిధంగా గుత్తేదారుకు నాణ్యత ప్రమాణాలతో నూతన భవనాన్ని పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి ఆదేశించారు. పరిశీలించిన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

## శివ స్వాములకు అన్న ప్రసాద పంపిణి

**నాగర్ కర్నూల్**



నాగర్కర్నూల్ జిల్లా ఓం నగర్ కాలనీ మెయిన్ రోడ్డులో గల వరలక్ష్మి పాండురంగయ్య శ్రీ లలితా సహస్రనామసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివదీక్ష స్వీకరించిన శివ స్వాములకు,వివిధ ప్రాంతాల నుండి శ్రీశైలం వెళుతున్న పాదచార శివ స్వాములకు,శివ భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నా ప్రసాదం,సాయంకాలం పళ్ళు,మజ్జిగ,రాత్రి అల్పాహారాన్ని పంపిణీ చేసారు.ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు.ఈ ప్రాంతంలోని శివ స్వాములు,కాలి నడకన శ్రీశైలం వెళ్తున్న స్వాములు,భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించాలని వరుకోరారు.

# బహుజన నేతలను టార్గెట్ చేసిన కాంగ్రెస్

## కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ను అరెస్ట్ చేయాలి.

## బిఎస్పీ గజ్వేల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నవీన్

జగదేవపూర్

కాంగ్రెస్ పార్టీ బహుజన నాయకులను టార్గెట్ చేసిందని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు నవీన్ అన్నారు. భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అడుగడుగున అవమానించిన కాంగ్రెస్ నేడు బహుజన నాయకులను టార్గెట్ చేసిందన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ బెహెన్ మాయావతి గారిని చంపేయాలన్న కాంగ్రెస్ నేత ఉదిత్ రాజును తక్షణమే అరెస్టు చేయాలనీ అన్నారు. ఈ విషయంపై రాహుల్ గాంధీ స్పందించాలి.నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాళ్లు వేసిన చరిత్ర కాంగ్రెస్ దని.. నేడు బహుజన సమాజాన్ని రాజ్యాధికారం దిశగా చైతన్యవంతం చేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు మౌనంగా ఉండటంలో అర్థమేమిటని ప్రశ్నించారు. జై భీమ్ జై మండల్ అనుకుంటూన్న కాంగ్రెస్... ఆ నినాదాల వెనుక దళితులపై కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి దళితులపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. దళితులపై కపట ప్రేమ చూపిస్తుందన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం బయట పడిందన్నారు. కాంగ్రెస్ పైకి జై భీమ్ అంటు దళితులను అంతం చేసే కుట్ర జరుగుతుందన్నారు.బెహెన్ జీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు ఉదిత్ రాజును తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ బీజేపీ రెండు పార్టీలు ఒకటి నాగుపాము ఒకటి తాచు పాము లాంటివి రెండు బహుజనులకు ప్రమాదకరమే అన్నారు...



## మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా కేంద్రం ఎకరానికి 7 క్వింటాళ్లు కొనుగోలు చేయాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**



హుస్నాబాద్

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా కందులను కేంద్రం ఎకరానికి 7 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కందుల కొనుగోలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదని మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఎకరానికి మూడు క్వింటాళ్లు 30కేజీ మాత్రమే కొనుగోలు చేయాలని జీవోలో ఉన్నదని తెలిపారు. ఇట్టి విషయంలో స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రానికి లేఖ ద్వారా క్వింటాలకు ఏడు క్వింటాళ్లు కొనుగోలు చేయాలని కోరారని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తరుపున జిల్లా కలెక్టర్ కు పలుమార్లు ఈ ప్రాంతంలో ఈ సంవత్సరం కందులు క్వింటాలుకి 6 నుండి 7 క్వింటాళ్లు పండినాయని మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఎన్నోసార్లు విన్నవించామని తెలిపారు. ఇట్టి విషయం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఈ ప్రాంత కేంద్రమంత్రి బండి సంజయ్ తక్షణమే స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా కందులు 7 క్వింటాలు కొనుగోలు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇ విషయంలో రాజకీయాలు చేయడం తగదని అన్నారు. రైతులకు కొనుగోలు చేయుటకు రిజిస్ట్రేషన్ కాకపోతే తాత్కాలికంగా రిజిస్ట్రేషన్ చేయిస్తామని రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని అన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, డైరెక్టర్లు తనకు ఆంజనేయులు, తేరాల మారుతి పోతుగంటి బాలయ్య డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితకుటుంబనికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి



చిన్నకోడూర్

మండల నికి చెందిన పులి పుష్పలత, సుమన్ దంపతుల కుమార్తె పులి శ్రీనిధికి గుండె ఆపరేషన్ కావడం వల్ల కుటుంబ నికి సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీ కృష్ణ ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి నుండి .రూపాయలు. 22000 చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబలకు సీఎం సహాయనిది ఒక వరం లాంటిది. సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వనికి, దీనికి సహకరించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదరా రాజానర్సింహ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో అర్బన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొలిమి బిక్షపతి, మండల ఉపఅధ్యక్షులు సందబోయిన పర్శరాం, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి ,నాయకులు నక్క రాజు,పెంబర్ల మల్లేశం, మల్కా మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చేర్యాల



చేర్యాల పట్టణానికి చెందిన సుద్దాల కన్నయ్య కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 28500 వేల రూపాయలను చెక్కును వారి కుటుంబ సభ్యులకు నాలుగు మండలాల యూత్ ఇంచార్జ్ శివగారి అంజయ్య అందజేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ అధ్యక్షుడు యాట బిక్షపతి రాము మాజీ ఉపసర్పంచ్ జంగేటి బిక్షపతి ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20న చలో విద్యుత్ సౌదాను జయప్రదం చేయాలి

**విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి**

**టీవీ ఏసి జేఏసీ సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్**

తొగుట



రాష్ట్రంలో 20 వేల మంది తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ లను కన్వర్షన్ చేయాలని కోరుతూ ఈనెల 20న టీవీ ఏసి జెఎసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో విద్యుత్ సౌదాను విజయవంతం చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టుల్లో కన్వర్షన్ చేయాలని వారి విద్యా అర్హతను బట్టి వారికి సబ్ ఇంజనీర్, జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్, పోస్టులను ఇవ్వాలని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహిస్తున్నాం గతంలో కూడా విద్యుత్ శాఖ మంత్రి గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి దృష్టికి కూడా ఆర్టిజన్ సమస్యలను తీసుకెళ్లడం జరిగింది. అలాగే మేనేజ్మెంట్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది అయినా ప్రభుత్వం మేనేజ్మెంట్ నుండి ఎలాంటి స్పందన లేనందున ఈనెల 20 న చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం దీనికి ఆర్టిజన్ కార్మికులు యూనియన్ లకు అతితంగా పేద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి

**-మండల పశువైద్యాధికారి డాక్టర్ సయ్యద్**




రాయపోల్

పశు సంపద అభివృద్ధి కోసం ఉచిత పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాయపోల్ మండల పశువైద్యాధికారి డాక్టర్ సయ్యద్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం వీరానగర్ గ్రామంలో పశుగణాభివృద్ధి సంఘం మరియు పశుసంవర్ధక శాఖ వారు సంయుక్తంగా ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పశుగణాభివృద్ధి చేయడం కోసం పశువుల ఆరోగ్యంగా ఉండటం కోసం ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని రైతులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ తమ పశువులకు ఎలాంటి జబ్బులు ఉన్న చికిత్స జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ శిబిరంలో 18-పశువులకు గర్భని విధారణ పరీక్షలు,2-పశు వులకు గర్భధారణ టీకాలు,2-పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు,16-పశువులకు సాధారణ చికిత్సలు,26-దూడలకు నటల నివారణ మందులు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ షకీల్, ఓఎస్ బాలకృష్ణ, ఓఎస్ నరేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాలమిత్రలు ఫయాజ్ వాజిద్, హర్షద్, పాడి రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా వసతి గృహం, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

కోహెడ



సిద్ధిపేట జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమ అగర్వాల్ కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలోని కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థినుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, మేనూ ప్రకారం భోజనం అందుతున్నదా స్వయంగా తనిఖీ చేశారు. నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సేవలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ హరీష్ కుమార్, తహసిల్దార్ సురేఖ, మండల వైద్యాధికారిణి డాక్టర్ నిమ్రా, మండల విద్యాధికారి పద్మ అయ్యగారు, ఇన్‌చార్జ్ ఎంపీఓ శోభా, సిడిపిఓ జయమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, పంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ అమలుకై యుద్ధం చేద్దాం

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఓ పి ఎస్ పై ఇచ్చిన హామీని నెరవేర్చాలి**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడుదాం**

**పాత పెన్షన్ విధానాన్ని సాధిద్దాం**

**టిఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ**




సిద్దిపేట

సిపిఎస్, యుపిఎస్ కి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరం ముందుకు అడుగు వేయాలని టిఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వయోలా గార్డెన్లో టిఎస్ సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షులు చేగూరి దేవరాజ్ ఆధ్వర్యంలో యుపిఎస్ పెన్షన్ స్కీం ను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ టీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మగౌరవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిన సీఎం రేవంత్ రెడ్డి హామీని నెరవేర్చలేదన్నారు. ప్రతి ఉద్యోగికి కావాల్సింది సెక్యూరిటీ, సేఫ్టీ దానికి భావజాలాలు, కులాలు సంఘాలు అనవసరమని పాత పెన్షన్ అమలయ్యేదాకా పోరాటమే తమ ఏకైక ఎజెండా అని అన్నారు. 2004 లో వచ్చిన ఎంపీఎస్ పై ఆనాడు సంఘాలు, మనమందరం మూకుమ్మడిగా దాడి చేసినట్లు ఉండి ఉంటే ఇప్పుడు ఈ పోరాటాల చరిత్ర ఉండేది కాదని గుర్తు చేశారు. రైతు చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో రైతులందరూ ఏకమై పోరాటం చేస్తే రైతు చట్టాన్ని వెనక్కి తీసుకోవడం జరిగిందన్నారు. మనమందరం కూడా ఏకమై సిపిఎస్ యుపిఎస్ పై వ్యతిరేకంగా పోరాడితే పాత పెన్షన్ విధానం అమల్లోకి వస్తుందని దానికి ప్రతి ఒక్కరు మార్చి 2న ధర్నా చౌక్ వద్ద జరిగే యుపిఎస్ సిపిఎస్ పై యుద్ధభేరి ని విజయవంతం చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడుదాం మన హక్కులను మనం సాధించుకుందాం అని అన్నారు. ఎంతోమంది ఉపాధ్యాయ సంఘాలను ఆసరా చేసుకుని రాజకీయంగా లబ్ధి పొందారు కానీ తమ సమస్యల మాత్రం సమస్యల గానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మడమతిప్పకుండా ముందుకు అడుగులు వెయ్యాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరాకుల శ్రీనివాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శి శశి యాదవ్, జగదీష్ ప్రవీణ్, సిపిఎస్ సంఘ సభ్యులు, ఉద్యోగ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## దళిత ఆత్మగౌరవ పతాక భాగ్యరెడ్డి వర్మ

**డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**



రాయపోల్

మహాత్మాగాంధీ, అంబేద్కర్‌ల కంటే ముందే అస్పృశ్యత నివారణకై, అణగారిన వర్గాల హక్కులకై గళమెత్తిన గొంతుక, దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక, అది హిందూ ఉద్యమ నిర్మాత, విద్యాప్రదాత, దీనజన బాంధవుడు, సంఘసంస్కర్త, నిమ్న జాతి జీవన వికాస భాగ్యరేఖ, తెలంగాణ గడ్డపై ఉదయించిన భాగ్యోదయం మన మాదరి వేంకట భాగ్యరెడ్డి వర్మ గారి 86 వ వర్థంతి సందర్భంగా మంగళవారం గజ్వేల్ అంబేడ్కర్ భవన్ లో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అధ్వర్యంలో అయన ప్రతిమకు పూలతో ఘనంగా నివాళ్ళులర్పించి అయన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి,వేణు మాట్లాడుతూ భాగ్యరెడ్డివర్మ 1888 మే 22న దళిత నిరుపేద కుటుంబంలో పుట్టిన భాగ్యరెడ్డి వర్మకు తల్లిదండ్రులు పెట్టిన పేరు మాదరి వేంకట భాగయ్య. అయితే దళితులు ఈ దేశ మూలవాసులని, వారే మొదటి పాలకుడు అనే అర్థాన్ని సూచించేందుకే రెడ్డి పదాన్ని వారి కులగురువైన భాగయ్యకు రెడ్డి పదాన్ని చేర్చి ‘భాగ్యరెడ్డి గా మార్చారు. తదనంతర కాలంలో హిందూ సమాజానికి భాగ్యరెడ్డివర్మ చేసిన సేవకు ఆర్య సమాజం ఆయనకు వర్మ అనే బిరుదును ప్రదానం చేసింది. భాగ్యరెడ్డి ప్రాథమిక విద్య చదువుతున్న సమయంలో తండ్రి మరణించడంతో ఒక బారిష్టర్ దగ్గర ఇంట్లో పనికి చేరాడు. అక్కడి న్యాయవాది సహకారంతో చదవడం, రాయడం నేర్చుకున్నారు. ఆ న్యాయవాదిని కలవడానికి వచ్చిన ప్రముఖులతో మాట్లాడుతూ ఈయన ఎన్నో కొత్త విషయాలు నేర్చుకునేవాడు. ఆ ఇంటికి వచ్చిన అన్ని పత్రికలను చదివేవాడు. ఈ క్రమంలో ఆయనకు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపకుల్లో ఒకరైన రావిచెట్టు రంగారావుతో పరిచయం కలిగింది. ఆయన ప్రోత్సాహంతో వర్మ ఎన్నో పుస్తకాలు చదివి విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడంతో పాటు ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషలు నేర్చుకున్నాడు. ఆయనపై బ్రహ్మసమాజంతో పాటు బుద్ధిజం ప్రభావం కూడా ఉండేది అందుకే ఆయన కుమారుడికి గౌతమ్ పేరు పెట్టారు. తరువాత కొంతకాలం ఒక ఎలక్ట్రికల్ కంపెనీలో, ఆ తరువాత నిజాం ప్రభుత్వ విద్యుత్ శాఖ ఉద్యోగంలో చేరాడు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో లండన్‌లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి నిమ్నజాతి తరఫున ప్రతినిధిగా అంబేద్కర్ పేరును సూచించినవాడు. అలాగే ఆది హిందువులు తమ గొడవలు, సమస్యలు తామే పరిష్కరించుకునే విధంగా మొహల్లా (బస్తీ) పంచాయితీలను నడిపేవాడు. అవి ఎన్నో వివాదాలను పరిష్కరించాయి. ఆయన కృషి ఫలితంగానే నాటి నిజాం ప్రభుత్వం 1931లో హైదరాబాదు సంస్థానంలో చేపట్టిన జనాభా లెక్కల్లో ‘అంటరాని’ వర్గాల వారిని ఆది హిందువులుగా నమోదు చేసింది. భాగ్యరెడ్డివర్మ ఆంధ్ర మహాసభ, ఆది హిందూ మహాసభ, అఖిల భారత ‘అంటరాని’ వర్గాల సభ వంటి సంస్థలు జాతీయ స్థాయిలో నిర్వహించిన అనేక సభలలో పాల్గొని తన జీవిత కాలంలో సుమారు 3,348 ఉపన్యాసాలు ఇచ్చాడు. దళిత జనోద్ధరణకై, వారి హక్కుల సాధనకై, హిందూ సమాజ పరిరక్షణకై జీవిత చరమాంకం వరకు పోరాడి ఎందరికో మార్గదర్శకుడుగా నిలిచిన మన భాగ్యనగరపు భాగ్య రత్నం భాగ్యరెడ్డివర్మ క్షయ వ్యాధితో 1939 ఫిబ్రవరి 18న మరణించాడన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నియోజకవర్గ నాయకులు మాసన్ పల్లి మైసయ్య,శ్రావణ్,లింగం,శేఖర్,అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

### ఫిబ్రవరి 20 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### చెవెళ్ల డివిజన్ పిడిఎస్ యూ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్

**చేవెళ్ల**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని చెవెళ్ల డివిజన్ పిడిఎస్ యూ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఫిబ్రవరి 20 న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో చలో హైదరాబాద్ పోస్టర్ ను చెవెళ్ల డివిజన్ పిడిఎస్ యూ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యం ఇంటింటి సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర



ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చేసిన వాగ్దానాలు 14 నెలలు పూర్తవుతున్న అమలు కాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎన్నికలలో ఇచ్చిన హామీలు ప్రకటించిన పథకాలని అమలు చేస్తామని నేటికి అమలు చేయకపోవడం ఏంటని విమర్శించారు. మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పథకాలను అమలు చేయలేక కాలయాపన చేస్తుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో పాలకులకు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పేదోడిని కొట్టి ఉన్నోనికి పెట్టు అనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని విమర్శించారు. తక్షణమే ప్రజలకు ఇస్తామన్న గ్యారెంటీలను హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ప్రజల పట్ల మొండి వైఖరి కలిగి ఉన్నాయని ప్రజలు చైతన్యవంతులై పాలకులకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయాలని 20 న హైదరాబాదులో నిర్వహిస్తున్న ప్రదర్శన సభకు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్, నరేష్, శ్రీనాథ్, పోచయ్య, నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తలదించుకొని చదివి తలెత్తుకునేలా జీవితంలో స్థిరపడాలి



**జగదేవపూర్**

జగదేవపూర్ మండలంలో అలీరాజపేట్ విన్సెంట్ హై స్కూల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాల గురించి జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ గజ్వేల్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని తెలిపారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలను పిల్లలను ఎవరైనా అవహేళన చేసిన ఇబ్బంది పెట్టిన మౌనం వీడి డయల్ 100 కు లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667343 కాల్ చేసి తెలుపాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ బిందు మాచర్ల, ఉపాధ్యాయులు గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, కానిస్టేబుల్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికల కంటే ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రత్యేకం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు, అభ్యర్థులు ఉన్నత విద్యావంతులు
- అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు నిబంధనలపై అవగాహన కలిగి ఉంటారు
- ఎన్నికల సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి
- ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఎమ్మెల్సీ ఎన్నికలను అధికారులు సిబ్బంది ఛాలెంజ్గా తీసుకొని నిర్వర్తించాలి
- మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ , కామారెడ్డి టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ బి. మహేష్ దత్ ఏక్కా, ఐఏఎస్

**సంగారెడ్డి**

సాధారణ ఎన్నికలకు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎన్నికలకు ఎంతో తేడా ఉంటుందని నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ కామారెడ్డి జిల్లాల టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ మహేష్ దత్ ఏక్కా, ఐఏఎస్.



అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఏ ఆర్ ఓ అధికారులతో ఎన్నికల విధులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు తారా డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని , అంబేద్కర్ స్టేడియంలోని డిఆర్సి సెంటర్ ను జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు తో కలిసి పరిశీలించారు. సమీక్ష సమావేశం సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సాధారణ ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రత్యేకత ఉంటుందన్నారు ప్రతిసారి జరుగుతున్న ఎన్నికల్లో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని అన్నారు. ఎస్ పి టి, ఎస్ ఎస్ టి, ఎస్ ఓ టి,ఎన్సిసి టీం ల ఏర్పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, సర్వే లైన్స్ టీమ్ ఏర్పాటు పనితీరు వివరాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు హాజరు కాని ఉద్యోగులకు షో కాజ్ నోటీసులు అందజేసి సస్పెండ్ చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎన్నికల కు సంబంధించి మొదటి, రెండవ రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని , మూడవ రాండమైజేషన్ కూడా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు అభ్యర్థులు ఉన్నత విద్యావంతులని ఎన్నికల విధులను సాధారణ ఎన్నికల్లో కాకుండా ఇప్పుడు లేదు జాగ్రత్త వ్యవహరించాలని ఎన్నికల నిర్వహణను చాలెంజింగ్ గా తీసుకొని పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , అదనపు ఎస్పీ సంజీవ్ రావు, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లాలోని నోడల్ అధికారులు, ఆర్ ఓలు , తహసీల్దార్ లు, ఎన్నికల విభాగ అధికారులు, సంబంబధిత అధికారులు, పాల్గొన్నారు.

## శనగ పంట క్షేత్ర దినోత్సవం



**జగదేవపూర్**

మండలంలోని అలీరాజ్ పేట గ్రామంలో శనగలో కొత్తరకమైనటువంటి %చీదీవ+% 47 అనే రకాన్ని రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన వ్యవసాయ శాఖ సహకారంతో మరియు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు నిర్వహించడం జరిగింది. శనగ రకం -47, -11 శనగ రకాలను ఏనుగుల రవీందర్ రెడ్డి రైతు పొలంలో ఏరువాక కేంద్రం , తోర్నాల వారి ఆధ్వర్యంలో పరీక్షించడం జరిగింది. -47 అనే రకము నిటారుగా పెరగడమే కాకుండా, కాయ పైకి కాయడం వలన మెషిన్ హార్వెస్టింగ్ చేసుకోవడానికి అనువైనటువంటి రకము, అంతేకాకుండా ఎండు తెగుల్ని సమర్థవంతంగా తట్టుకొని ఎనిమిది నుంచి పది క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, -11 శనగ రకంతో పోల్చితే - 47 శనగ రకం అధిక దిగుబడి వస్తుందని మరియు గింజ బరువు అధికంగా ఉంటుందని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. తర్వాత ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి అనే రైతు పొలంలో వేసిన ధనియల సాగు ను పరిశీలించారు. ధనియాల సాగుతో యాసంగిలో తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో, తక్కువ కాలంలో దిగుబడిని పొందవచ్చని, అడవి పందులు మరియు కోతుల బెడద ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ జే. విజయ్, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ మరియు శాస్త్రవేత్త పల్లవి, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తరణ అధికారి కవిత మరియు అలిరాజ్ పేట రైతులు పాల్గొన్నారు.

## బోనస్ ఈక్విటీ షేరుకు ఆమోదం తెలిపిన కేబీసీ గ్లోబల్ లిమిటెడ్

**ముషీరాబాద్**

KARDA™ CONSTRUCTIONS
BUILDERS & DEVELOPERS

కేబీసీ గ్లోబల్ లిమిటెడ్, బీఎస్ ఈనెల 15న జరిగిన థీమ్ మీటింగ్ లో నిర్మాణ, స్థిరాస్తి అభివృద్ధి వ్యాపారంలో పాల్గొన్న డైరెక్టర్ల బోర్డు 1:1 నిష్పత్తిలో బోనస్ ఇష్యూకు(రూ.1 చొప్పున పూర్తిగా చెల్లించే ప్రతి ఈక్విటీ షేరుకు ఒక బోనస్ ఈక్విటీ షేరు) కంపెనీ వాటాదారుల ఆమోదానికి లోబడి ఆమోదం తెలిపిందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ పేరును ధరన్ ఇన్ ఫ్రా-ఈపీసీ లిమిటెడ్ గా లేదా ఆర్ వోసీ ఆమోదించిన మరో పేరుగా మార్చాలని డైరెక్టర్ల బోర్డు ప్రతిపాదించిందన్నారు. యూకేకు చెందిన కేబీసీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఛైర్పర్సన్ గా నరేశ్ కర్దా నియామకానికి కంపెనీ ఆమోదం తెలిపిందన్నారు. సమీప భవిష్యత్తులో విస్తరణ%

## ఘనంగా నందమూరి తారకరత్న ద్వితీయ వర్ధంతి

### ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన సతీమణి నందమూరి అలేఖ్య





**కూకట్పల్లి**

సినీహీరో స్వర్గీయ నందమూరి తారకరత్న ద్వితీయ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి బాలయ్య యువసేన ఆధ్వర్యంలో జేఎన్టీయూ సర్కిల్ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఆయన సతీమణి నందమూరి అలేఖ్య విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆటో కార్మికులకు, జేఎన్టీయూ సెక్యూరిటీ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్దార్ పటేల్ నగర్ గ్రేస్ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అట్లూరి దీపక్, పవన్ మార్ని, కోటి ఆతోట, చెరుకూరి రవి, మదన్మోహన్, కోగంటి ప్రసాద్, రాజేష్ సాడోజు, కాకర్ల గోపికృష్ణ, చావా వినయ్, బత్తుల మణిదీప్, సాయి కుమార్, కర్నాటి కొండలరావు, విక్రమ్ సింహా, అఖిల్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం

### కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి**



నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం అని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గం మూసాపేట్ లో నివాసం ఉండే భూసాని శ్రావణి(36) భర్త రమేష్ గుప్త ఎర్రమంజిల్ లోని ఏఐజి హాస్పటల్ లో చేరి ప్రసూతి సమయంలో చిన్నప్రేగుకి చికిత్స చేశారు. చికిత్స అనంతరం కూకట్ లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేయించారు. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు చెక్కులు 54 500,(21000o33500) రూపాయలు మంజూరు అయ్యాయి.

## సినీహీరో స్వర్గీయ నందమూరి తారకరత్న గారి ద్వితీయ వర్ధంతి



సినీహీరో స్వర్గీయ శ్రీ నందమూరి తారకరత్న గారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా, బాలయ్య యువసేన - కే పి హెచ్ బి వారి ఆధ్వర్యంలో, జే ఎన్ టి యు సర్కిల్ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఆయన సతీమణి నందమూరి అలేఖ్య విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఆటో కార్మీకులకు, జే ఎన్ టి యు సెక్యూరిటీ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సర్దార్ పటేల్ నగర్ గ్రేస్ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అట్లూరి దీపక్, పవన్ మార్ని, కోటి ఆతోట, చెరుకూరి రవి, మదన్మోహన్, కోగంటి ప్రసాద్, రాజేష్ సాడోజు, కాకర్ల గోపికృష్ణ, చావా వినయ్, బత్తుల మణిదీప్, సాయి కుమార్, కర్నాటి కొండలరావు, విక్రమ్ సింహా, అఖిల్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులను సందర్శించిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తూప్రాన్ సీఐ రంగా కృష్ణ

**శివ్వంపేట**



శివ్వంపేట మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న పోలింగ్ బూతులు పరిసర ప్రాంతాలను సందర్శించిన మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,తూప్రాన్ సి ఐ రంగా కృష్ణ,పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ సిబ్బందికి సూచన చేశారు,ఈ కార్యక్రమంలో శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు,

## సబ్బుబిళ్ల మీద శివాజీ చిత్రం వేసిన రామకోటి రామరాజు

### హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు శివాజీ

### అతని శౌర్యం, ధైర్యం ప్రతి భారతీయునికి ఆదర్శం






**రాయపోల్**

ఛత్రపతి శివాజీ జయంతిని సందర్భంగా సబ్బుబిళ్ల మీద శివాజీ చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి భారతీయుని గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోన మహానుభావుడు ఛత్రపతి శివాజీ అన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు, ఓటమి ఎరుగని ధీరుడు అన్నాడు. దైవభక్తికి మహిళల పట్ల ఆకుంటిత భావం కల్గిన వారు. మరాఠ సామ్రాజ్య స్థాపకులు శివాజీ అన్నారు.

# శేరిలింగంపల్లిలో అభివృద్ధి ఎక్కడ : డా.మాధవరెడ్డి

**శేరిలింగంపల్లి**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డా.మాధవరెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు.ఇటీవల తెలంగాణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేనను ఈసీ చేర్చడం, గాజుగ్లాసు సింబల్ ను రిజర్వ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి డా.మాధవరెడ్డి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లిలో సమస్యలు అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అధికారులను కలిసి పిర్యాదు చేసిన కూడా చర్యలు చేపట్టడం లేదు. ప్రజాప్రతినిధిలు శంకుస్థాపనలు చేసిన కూడా పనులు మొదలు పెట్టడం లేదు.ప్రభుత్వం మారినా.. అధికారులు మారినా.. అక్రమ అక్రమ కట్టడాలు మాత్రం ఎక్కడా ఆగడం లేదు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారుల తీరు సైతం మారడం లేదు. అధికారుల పనితీరుపై విమర్శలు గుప్పుమంటున్నా.. జీహెచ్ఎంసీ అధికారులు ఎందుకో లైట్ తీసుకుంటున్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ.. ఇల్లీగల్ నిర్మాణాలను వదిలేస్తూ జేబులు నింపేసుకుంటున్నారు. 'అనేవాళ్లు అంటూనే ఉంటారు.మనం చేసే పని చేసుకుందాం' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా విచ్చలవిడిగా బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. జీహెచ్ఎంసీ ఆదాయానికి గండికొడుతూ వందల సంఖ్యలో నూతన భవనాల నిర్మాణం కొనసాగుతోంది. ఉన్న స్థలానికి, కడుతున్న నిర్మాణాలకు ఎక్కడా పొంతన కుదరడం




లేదు. స్థలం తక్కువైనా సెల్లార్లు తవ్వి 7, 8 అంతస్థుల నిర్మాణానికి ఏమాత్రం తగ్గేది లేదంటున్నారు.ఎవరికేం పోయేది లేకున్నా జీహెచ్ఎంసీ మాత్రం భారీగా తన ఆదాయాన్ని కోల్పోతోందని, ప్రజా సమస్యల పైన ప్రజల తరఫున ప్రశ్నించడానికి శేర్లింగంపల్లి జనసేన పార్టీ నమస్తే శేరిలింగంపల్లి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నాం. ప్రజా సమస్యలను తీర్చడమే జనసేన పార్టీ ముందుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ డా. మాధవరెడ్డి చందానగర్ డివిజన్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు, హఫీస్పేట్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ కుమార్, మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ హరి నాయక్ మరియు పార్టీ నాయకులు విష్ణువర్ధన్ నాయుడు, శివ,పంతం రంగా శ్రీనివాస్, గుంటూరు శ్రీనివాస్, జనసైనికులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ కు ఘనంగా బోనాలు

**అల్లాదుర్గం**

అల్లాదుర్గం మండలం చిల్వేర్ గ్రామంలో రెండవ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి గౌడన్నలు ఘనంగా బోనాలు సమర్పిచారు.శివ సత్తుల సిగాలతో ,పోతురాజుల విన్యాసాలతో ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు.భోజనం ప్రకృతి. బోనం వికృతి. బోనం అంటే భోజనం. జానపదులు తమకు ఇష్టమైన గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనం. దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రవక్తులతో సమర్పిస్తారు. చిన్నముంతలో పానకం పోస్తారు. దానిపై దివ్వే పెట్టి బోనంజ్యోతి వెలిగించి జాతర కన్నులపండుగా నిర్వహిస్తారు. వేటపోతుమెడలో వేపమండలుకట్టివ్యాధి నిరోధకశక్తిని పెంచే పసుపు కలిపిన నీరు, వేపాకుల్ని చల్లుకుంటూ భక్తులు ఊరేగింపుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి తరలివెళ్లి బోనాలు సమర్పిస్తారు. బోనం అంటే భోజనం అని అర్థం. ఆ భోజనాన్ని అమ్మవారికి నైవేద్యంగా పెట్టడం ఆచారంగా వస్తున సంప్రదాయం.ముందుగా ఆ బోనాన్ని ఒక మట్టి కుండలో వండుతారు ఆలావండిన కుండకి సున్నము, పసుపు, కుంకుమ, వేపాకులు కూడా పెడ్తారు అలాగే ఆ కుండా పై ఒక దీపాన్ని ఉంచుతారు.ఇలా వండిన బోనం ఎంత పవిత్ర మైందంటే అంతే శుభ్రమైనది కూడా. అలా వండిన బోనానికి సున్నం, పసుపు, వేపాకులు పెట్టడం వలన ఎటువంటి చెడు క్రిమి కీటకాలు రావు.ఇందులో వాడిన సున్నం, పసుపు, వేపాకులు ఇవ్వన్ని యాంటీ సెప్టిక్, యాంటీ బైయోటిక్ కి సంబంధించినవే కాబట్టి ఇందులోకి ఎటువంటి క్రిమి కీటకాలకు బోనం లోపలికి వెళ్ళే అవకాశం









లేదు.అందువలన ఈ బోనానికి ఇంతపవిత్రత, శుభ్రత ఉంటుంది. అందుకే మనం బోనం పై దీపం ఎందుకు పెడతారంటే మనం బోనం ఎత్తుకొని వెళ్ళే దారి కనుక చీకటిగా ఉంటే అప్పుడు మనకు ఆ దీపమే మనకు త్రోవ్వ చూపిస్తుంది అంటే దారిలో వెలుగులు అన్నామాట ఇది బోణం ప్రత్యేకత.ఈ కార్యక్రమంలో దామరాంచ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు రాజా గౌడ్, లక్ష్మీ అంజా గౌడ్,సీత కిరణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ నారాయణ రెడ్డి, మల్లమ్మ మల్లయ్య, నర్సారెడ్డి యాదయ్య, శంకర్ రెడ్డి బోజి రెడ్డి ,జగం రెడ్డి నాగప్ప రాం రెడ్డి బాల్ రాజు అంజయ్య కిష్టయ్య, అమృతయ్య జనార్ధన్ గౌడ్ దశరథ్ గౌడ్, శ్రీశైలం గౌడ్ ప్రభాకర్ గౌడ్ అరవింద్ గౌడ్ క్రిష్ణ గౌడ్ శ్రీకాంత్ గౌడ్,శ్రీధర్ గౌడ్ మరియు గ్రామ ప్రజలు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖి చేసిన తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, ఎస్సై మధుకర్ రెడ్డి

**శివ్వంపేట**



శివ్వంపేట-తుఫాన్ ప్రధాన రహదారి పై సిఐ రంగా కృష్ణ,శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి,పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక వాహనాల తనిఖి నిర్వహించారు,ఎటువంటి ధ్రువ పత్రాలు లేని వాహనాలు,నెంబర్ ప్లేట్ లేని వాహనాలను దాదాపు10 వాహనాలను సీజ్ చేయడం జరిగింది,ఈ సందర్భంగా సిఐ రంగాకృష్ణ మాట్లాడుతూ,, రోడ్ నిబంధనలను వాహనదారులు తప్పకుండా పాటించాలి అన్నారు, వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు,వాహనాలకు సంబంధించి అన్ని రకాల ధ్రువపత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు,

## ఘనంగా రేణుకా మాతా అభిషేకం

**కొల్చారం**

ఆది శక్తి పరాశక్తి అయినా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని సంధ్యా రమేష్ దంపతులు కోరుకున్నారు. అమ్మ ను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రతిష్ట అనంతరం 2 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో రాచమళ్ళ సంధ్యా రమేష్, పెళ్ళి రోజు సందర్భంగా దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రకాష్ పంతులు వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దంపతులకు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల యాదగౌడ్, పాతూరి అంజా గౌడ్, పాతూరి దయాకర్ గౌడ్, కొమ్ముల సురేష్ గౌడ్, కొమ్ముల రాజు, సత్య గౌడ్, అశోక్ గౌడ్, రాజగౌడ్, జంగా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మకు బోనాలు

**అమ్మా మమ్మల్ని దీవించు తల్లి**

**శివసత్తుల పూనకాలు పోతరాజుల విన్యాసాలు**



**మెదక్**



కౌండిన్యుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుకా మాత (ఎల్లమ్మ) ఆశీస్సులు ఎల్లప్పుడు కలిగి ఉండాలని మంగళవారం మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో 31వ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు అను గుణంగా ఆధ్యాత్మిక చింతనతోనే పసుపు కుంకు మలతో అందంగా అలం కరించిన బోనాలను తయారు చేసి మహిళలు నూతన వస్త్రా లు దరించి నెత్తిన పెట్టుకుని ప్రధాన వీదుల గుండా ఊరేగించారు. ఈ బోనాలు ఉరేగింపులో పోత రాజుల, శివ సత్తుల విన్యాసాలు , యువకుల నృత్యాలు. శివ సత్తుల పూనకాలు డబ్బు వాయి మధ్య మరియు డిజే సౌండ్ తో పురవీదుల గుండా తరులుతు యువకుల కేరింతల మధ్య అంగరంగ వైభవంగా బోనాలను అమ్మ వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ అరేళ్ళ విద్యాదర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మంగ రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, ఆరేళ్ళ జనార్ధన్ గౌడ్, మంగ అశోక్ గౌడ్, నర్సింలు గౌడ్ యాదగిరి గౌడ్, ముత్యం గౌడ్. మంగ నారాగౌడ్, శంకర్ గౌడ్,కృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు గౌడ సంఘం సభ్యులు, మహిళలు భారి ఎత్తున పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం : నూనె కుమార్



**కొండపాక**

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఒక వరం లాంటిదని బారాస కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన గాజులపాటి మధు, తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన షేక్ మదార్ బిలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను నూనె కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు అకస్మాత్తుగా అనారోగ్యం బారిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ వరంలాగా పని చేస్తుందని తెలిపారు. సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలకు సీఎంఆర్ఎఫ్ అంటే తెలియదని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కేసీఆర్ వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు సిఎంఆర్ఎఫ్ అందుబాటులోకి వచ్చిందని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజలు ఎవరైనా అకస్మాత్తుగా అనారోగ్యం పాడిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లయితే సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి ద్వారా ఆర్థిక తోడ్పాటును అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము కనుక నర్సింలు, ఎండి. ముజ్జు, గాధగోని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను సన్మానం



**చిన్నకోడూర్**

మండల పరిధి శంకరయ్యకుంట గంగపుత్ర సంఘం సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను హైద్రాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. గ్రామంలో గంగపుత్రులకు గంగాభవాని దేవాలయం లేనందున వారికి వారి కుల దైవం గంగాభవాని దేవాలయం కట్టాలని ఆలోచనతో మంగళవారం గంగపుత్ర సంఘం సభ్యులు వారి సమస్యలను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కి వెళ్ళి తెలంగాణ రాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ మీకు ఇంకా ఏ విధమైన సమస్యలు ఉన్నా తమదృష్టికి తీసుకురావాలని సందర్భంగా అన్ని విధాలుగా సహకరిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శంకరయ్య కుంట గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి నరేష్

**రాయపోల్**

రాయపోల్ మండల పరిధిలోని రాంసాగార్ గ్రామానికి చెందిన కొన్నింటి ప్రసాద్ యువరైతు వరి పోలాలను పరిశీలించిన రాయపోలు మండల వ్యవసాయ అధికారి నరేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియను పరిశీలించటం జరిగింది. కొన్ని చౌడు భూమిలో వరి ఎర్రభారి వేసిన కర్ర వేసే నట్లు వుండి పొలం అంతా బుడ బూడగా వుండి వరి వేర్లు నల్లగా మారి భూమి లోపలి పోషకాలు తీసుకోకపోవటం వలన జింక్ మరియు ఇతర పోషకాల లోపాలు కనిపిస్తాయి. దీని నివారణకు 19.19.19 ఒక కేజీ ఎకరానికి, జింక్ సల్ఫేట్ 400-500 గ్రాములు ఎకరానికి రెండు సార్లు పిచికారి చేసి, పొలం బాగా నెర్రలు వచ్చే లాగా ఆరబెట్టాలి. ప్రస్తుతం యాసంగిలో జింక్ లోపాలు ఎక్కువ కనిపించే అవకాశం ఉందని జింక్ నివారణ కోసం జింక్ సల్ఫేట్ 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. అదే విధంగా ప్రస్తుతం గ్రామాలలో పంట నమోదు కార్యక్రమం వ్యవసాయ విస్తరణ అధికారులు చెయ్యటం జరుగుతుంది కావున రైతులు అందరు సహకరించి పంట నమోదులో సహకరించాలి అని మనవి. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, స్వర్ణలత, గణేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 6న మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ పదో ఎడిషన్

**ముషీరాబాద్**

దేశంలోని ప్రభావవంతమైన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో అగ్రగామి అయిన మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్(ఎంఐఎఫ్) తన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ఇండియన్ ఇన్నోవేషన్ ఐకాన్స్ పదో ఎడిషన్‌ను నిర్వహించనున్నట్లు మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఫౌండర్ హర్ష్ మారివాలా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది గతంలో ఇన్నోవేషన్ ఫర్ ఇండియా అవార్డులు అని పిలిచే, ప్రస్తుతం దాగి ఉన్న, గేమ్ ఛేంజింగ్ ఆవిష్కరణలను గుర్తిస్తుందన్నారు. మార్చి 6న ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో వెయ్యి మంది ప్రముఖ నాయకులు, పారిశ్రామికవేత్తలు, ఇన్వెస్టర్లు, ఛేంజ్ మేకర్లతో ఈ గ్రాండ్ ఈవెంట్ జరుపనున్నట్లు తెలిపారు.

# కేంద్రం పేదల బడ్జెట్ ప్రకటించాలి.. వామపక్షాల నిరసన

అలంపూర్

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడి పేదల బడ్జెట్ ను ప్రకటించాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వెంటనే సవరించాలని, బడ్జెట్ ను సవరించే వరకు వామపక్ష పార్టీలుగా ప్రజల పక్షాన పోరాడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఆశన్న తెలిపారు. వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లోని వైయస్సార్ చౌరస్తా వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులపై విధించే పన్నును 22 శాతం నుంచి 15 శాతానికి తగ్గించారని,పేదలు మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే వస్తువులపై విపరీతమైన పన్నులు విధిస్తున్నారని విమర్శించారు. సంపదను సృష్టించే ప్రజలు, రైతులు, కార్మికులను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు కేంద్రం ఊడిగం చేస్తున్నదని విమర్శించారు. పేద ప్రజల ద్వారా ఆదాయాన్ని పొంది వారి కోసం ఖర్చు చేయకుండా బడా కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారీలకు రాయితీలు




ఇస్తూ దేశాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. దేశ ఆర్థిక అభివృద్ధి ముందుకు వెళ్లాలంటే ప్రజల కొనుగోలు శక్తి పెరగాలని, కొనుగోలు శక్తి పెరగాలంటే ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా బడ్జెట్ లో ఎటువంటి ప్రాతిపాదనలు లేవని విమర్శించారు. ప్రజలకు ఉపాధి కల్పించకుండా దేశ ఆర్థిక అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలలో ధనికులపై వారసత్వ పన్నును విధిస్తున్నారని, మన దేశంలో ఎందుకు విధించడం లేదని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఉపాధిని పెంచే ఉపాధి హామీ పథకానికి నిధులలో కోతలు విధిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ అనుకూల బడ్జెట్ ను సవరించి విద్యా, వైద్యం గ్రామీణ ఉపాధి హామీ వంటి సంక్షేమ రంగాలకు నిధుల కేటాయింపు పెంచేంతవరకు వామపక్ష పార్టీలుగా ప్రజలకు అండగా నిలిచి పోరాడుతామని తెలిపారు.నిరసన కార్యక్రమంలో సిపిఎం, సీపీఐ నాయకులు వివి నరసింహ, ఎల్కూర్ రంగన్న, వెంకట్రామిరెడ్డి, చిన్న, మస్తాన్, పవన్, భీముడు, రామాంజనేయులు, నరేష్, మహేష్, రంగన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాధితునిపై మద్దూర్ ఎస్సై దాడి

**పోలీస్ స్టేషన్ ముందు వివిధ పార్టీ నాయకులు ధర్నా**

**కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అదే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

నారాయణపేట

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన కావలి ఎల్లప్ప (42) తండ్రి తిమ్మప్ప అనే వ్యక్తిని సోమవారం రోజు కారణం లేకుండా పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి ఎస్సై చితకబాదినట్టు బాధితుడు పోలీస్ స్టేషన్ ముందు రోడ్డు పై కూర్చుని తన కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించారు.వివరాలలోకి వెళ్తే కావాలి ఎల్లప్ప తండ్రి తిమ్మప్ప అనే వ్యక్తికి అల్లిపూర్ గ్రామంలో నిత్యం కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు.ఎల్లప్ప భార్య గత నాలుగు నెలల క్రితమే మరణించగా, కుటుంబ పోషణ కోసం తనతో పాటు తన తల్లి భీమమ్మ అదే గ్రామంలో ఉన్న పాఠశాలలో గత 10 సంవత్సరాలుగా వివిధ పనులు చేస్తూ (స్కావెంజర్) కుటుంబ పోషణకు సహకరించేది.గత 3 నెల తల్లి భీమమ్మ నెలసరి జీతం రావడంతో రావడంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కావాలి ఎల్లప్పకు సమాచారం ఇచ్చి చెక్కును అందజేశారు. పాఠశాల నియమం ప్రకారం ఆ చెక్కుపై పాఠశాల ప్రధానోపాధ్యాయంతో పాటు చైర్మన్ వెంకటమ్మ సంతకం అవసరం వచ్చింది.ఇదే అంశంపై పదేపదే చర్చించగా వెంకటమ్మ మాట్లాడుతూ అల్లిపూర్ మాజీ సర్పంచ్ నీకు చెక్కు పై సంతకం చేయవద్దని తెలిపినట్టు ఆరోపించారు.ఇదే అంశంపై ఎల్లప్ప పాఠశాలలో ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులతోపాటు అందరి సమక్షంలో పాఠశాల చైర్మన్ వెంకటమ్మను అడగడం జరిగిందని బాధితుడు ఎల్లప్ప తెలిపారు.అధికార పార్టీ నాయకుడి పోలీసులకు ఫోన్ అల్లిపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అధికార పార్టీలో కీలకంగా కొనసాగుతున్నారు.నూతనంగా ఏర్పడ్డ కొత్తపల్లి మండలంలో తన చెప్పిందే వేదంగా భావిస్తూ సామాన్య వ్యక్తులపై తన రాజకీయ బలాన్ని చూపిస్తున్నాడని బాధితుడు ఎల్లప్ప ఆరోపించారు. కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న తనను కానిస్టేబుళ్లు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మద్దూరు పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ఉంచగా ఎస్సై దురుసుగా ప్రవర్తిస్తూ విచక్షణారహితంగా కొట్టినట్టు బాధితుడు ఆరోపించారు.





**ఎల్లప్పును కోస్గి పోలీస్ స్టేషన్ కు తరలింపు**

మద్దూర్ పోలీస్ స్టేషన్లో తనను కొట్టిన తర్వాత కోస్గి సిఐ సైదులు ముందు బండ బూతులు తిడుతూ అనంతరం పక్క రూములోకి తీసుకెళ్లి విచక్షణారహితంగా కొట్టడం జరిగిందని అలాగే తనను మద్దూర్ పోలీస్ స్టేషన్ నుండి కోస్గి పోలీస్ స్టేషన్కు ఎందుకు తరలించారని మీడియా ముందు లబోదిబోమన్నారు.మద్దూర్ పోలీస్ స్టేషన్ ముందు బాధిత కుటుంబ సభ్యులు,వివిధ పార్టీ నాయకుల ధర్నా సోమవారం రోజు ఎల్లప్పను మద్దూర్ మరియు కోస్గి పోలీస్ స్టేషన్లో కొట్టిన తర్వాత సుమారు రాత్రి 7:30 నిమిషాలకు వదలడం జరిగిందని, తన ఏ కారణం చేత ఎస్సై మరియు పోలీసులు ఈ విధంగా చిత్రహింసాల గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్లప్ప కుటుంబానికి బిజెపి మరియు బిఆర్ఎస్ నాయకులు మద్దతు పలుకుతూ క్రమశిక్షణ రహితంగా ప్రవర్తించిన ఎస్సై విజయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.సిఐ సైదులుకు ఎస్ఐపై ఫిర్యాదు ధర్నా నిర్వహిస్తున్న బాధ్యత కుటుంబ సభ్యులను మరియు వివిధ పార్టీ నాయకులను కోస్గి సీఐ సైదులు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది కాబట్టి ధర్నా నిర్మించుకోవాలని సూచించగా అదే సందర్భంలో పోలీస్ స్టేషన్ నందు ఎస్సై విజయ్ కుమార్ పై చర్య తీసుకోవాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.సీఐ సైదులు వివరణ కావాలి ఎల్లప్పను పోలీసులు



కొట్టలేదని అలాగే మద్దూర్ పోలీస్ స్టేషన్ నుండి బాధితున్ని కోస్గి పోలీస్ స్టేషన్ కు ఎందుకు తీసుకువచ్చారనే అంశంపై మరియు ఇతర అంశాలపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టి జిల్లా స్థాయి అధికారులకు తెలియజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వెంకటయ్య, సాయిలు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం,అధ్యక్షులు గోపాల్, మధుసూదన్ రెడ్డి, నెల్లి రాములు,భూనీడు సాయిలు,మల్లేష్ యాదవ్,ఆయా గ్రామాల ప్రజలు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి





నారాయణపేట

నారాయణపేట జిల్లాలో ఈ వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో తాగునీరు–స్వచ్ఛభారత్ మిషన్ ఉపాధి హామీ కూలీలు యాక్షన్ ప్లాన్ 2025 జల శక్తి అభియాన్ వనమహోత్సవ కార్యక్రమాలపై ఎంపీడీవో ఎంపీవో ఉపాధి హామీ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించి కూలీలకు వేసవిలో అండగా నిలవాలన్నారు.ఉపాధి హామీ పనుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. జిల్లాలో లేబర్ మొబిలైజేషన్ ను ఇంప్రూవ్ చేయాలన్నారు. నర్సరీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆయా గ్రామాలలో నర్సరీల ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలన్నారు.11 సంవత్సరాల పాటు నర్సరీల నిర్వహణ జరుగుతున్నా..చాలాచోట్ల ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి ఎద్దడి లేకుండా అన్ని గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టానన్నారు. మిషన్ భగీరథ ద్వారా నేటి సరఫరా సక్రమంగా జరగాలని ప్రతి గ్రామంలో క్లోరినేషన్ చేయాలని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలన్నారు. మోటార్ల మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు.ప్రతి గ్రామంలో పర్యటించి నీటి సరఫరా లో ఆటంకం లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా లీకేజీలు ఉంటే మరమ్మతులు చేయించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప,డిపిఓ కృష్ణ, మిషన్ భగీరథ ఈ ఈ వెంకట్ రెడ్డి, రంగారావు, హౌసింగ్ పీడీ ఉన్నారు.

## అక్షయపాత్ర మధ్యాహ్న భోజనంలో నాణ్యత కరువు

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సమీర్, చందు**



చేవెళ్ల

అక్షయపాత్ర మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపం కనిపిస్తుందని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు సమీర్, చందు అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నాయకులు భోజనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. అక్షయపాత్ర మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదన్నారు. గతంలో మాదిరిగా పాఠశాల ఆవరణలో వండిన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. నిలువ చేసిన ఆహారం తినడం వలన విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కు గురై అవకాశాలు ఉన్నాయన్నారు. ఫుడ్ పాయిజన్ తో ఇప్పటికే విద్యార్థులు పిట్టల రాలిపోతున్న ప్రభుత్వంలో చలానం లేదన్నారు. మధ్యాహ్న భోజన కాంట్రాక్టర్ ను అక్షయ పాత్రకు ఇవ్వద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్షుడు చరణ్, ఇర్ఫాన్, విష్ణు, సాయి కళ్యాణ్, మురళి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలి



శేరిలింగంపల్లి

మొన్న ఖానమేట్ అసైన్డ్ బూమిలో కల్లుదుకాణం ఉందనే పేరుతో మొత్తం కల్లు దుకనాని ధ్వంసం చేశారు కావాలని ఒక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారు. తాజాగా ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తనకు అనుకూలంగా లేని కాంగ్రెస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలుచేపడుతున్నారు.సోమవారం మియాపూర్ టేకు నరసింహనగర్ లో శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ శ్రీకాంత్ వచ్చిన పని చేసుకుని వెళ్లకుండా పక్కనే ఉన్న మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్ ఇంటి గోడ రోడ్డులో ఉందనే కుంటి సాకుతో నిలబడి ఇంటి ముందు ఉన్న షెడ్డుతో పాటు మొత్తం గోడను కూల్చేశారు.అదే రోడ్డులో శంకుస్థాపన చేసిన శిలాఫలకం దిమ్మ రోడ్డు మద్యలోనే కటించారు. అధికారులు కుడా ఎలాంటి నోటీసులు ఇవకుండా రాంచందర్ గౌడ్ వోచ్చేలోపే అధికారుల పై వత్తిడి చేసి మొత్తం ధ్వంసం చేపించారు. అధికారులు అక్కడ బెల్ట్ షాప్ ఉంది అని చెప్తున్నారు బెల్ట్ షాప్ ఉంటే నడిపించే వారిపై చర్య తిసుకోవాలి తప్ప రాంచందర్ గౌడ్ ఇంటిగోడను నోటీసులు ఇవ్వకుండా పక్కన ఉండి కుల్పించడం ముమ్మాటికి కక్షసాధింపు చర్యనే చిత్తశుద్ధి ఉంటే గురునాథ్ చెరువు పక్కానా కడుతునటువంటి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి బారి నిర్మాణాలు చేస్తున్నారు వాటి ని ఇలా పక్కన నిలబడి కూల్చిపించే దమ్ము ఎమ్మెల్యే,కార్పొరేటర్ కి ఉంటే అక్కడ చూపించాలి అదే విధంగా టాకీటౌన్ థియేటర్ వాళ్ళు పార్కింగ్ పేరుతో పటేల్ చెరువు కబ్జా చేస్తే వాళ్లకు కావలసినంత జాగా వదిలి చెరువుకట్ట నిర్మాణం చేశారు మీకు చిత్త శుద్ధి ఉంటే వాటిపై చర్య తీసుకొండి పక్కనే నిలబడి కుల్పించండి. వాళ్ళు ప్రజల ఆస్తుల ను కొల్ల గొట్టి కోట్లు గడిస్తున్నారు.ఇలాంటి చర్యలు మానుకోకపోతే భవిష్యత్తులో బస్తీలలో తిర్గనిచ్చే పరిస్థితి ఉండదు అని తాండ్ర రాంచందర్ గౌడ్ హెచ్చరించారు.

## సిర్గాపూర్లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై వెంకట్ రెడ్డి

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు నమోదు**

**పేకాట ఆడిన, ఆడించిన వ్యక్తులపై కేసు నమోదు**

**బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన**

**కఠిన చర్యలు తప్పవు జాగ్రత్త...!**

సిర్గాపూర్



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తా వద్ద మంగళవారం సిబ్బందితో కలసి ఎస్సై వెంకట్ రెడ్డి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారికీ డిడి కేసు నమోదు చెయ్యడం జరిగింది. మండల కేంద్రంలో, మండల పరిధిలో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టు బడిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, పేకాట ఆడినా, ఆడించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. ఆయనతో పాటు హెడ్ కానిస్టేబుల్ మచ్చేందర్, సీతారాం, లక్ష్మీకాంత్, సర్దార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.